నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
బుధవారం సెప్టెంబర్ 11,2024 www.navatelangana.com

వినాయక విగ్రహాల నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేయాలి



నవతెలంగాణ- హాలియా

వినాయక విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర అధికారులను ఆదేశించారు. మంగళవారంహాలియా సమీపంలోని 14 వ మైలు రాయి వద్ద నిర్వహించే గణేష్ విగ్రహాల నిమజ్జన ప్రదేశాన్ని వారు అధికారులతో కలిసి సందర్శించారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా అవసరమైన అన్ని ఏర్పాటు చేయాలని, బారికేడింగ్ , క్రేన్లు ,లైటింగ్, గజ ఈతగాళ్ళు,ఏర్పాటు చేయాలని,పిచ్చి మొక్కల తొలగింపు,నేల చదును చేయించాలని ఆదేశించారు. వారి వెంట అదనపు ఎస్పి రాములు నాయక్,వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి: ఎమ్మెల్యే



నవతెలంగాణ -దేవరకొండ

అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అర్హులైన 10మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి%డ%షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.దేశంలోనే ఈ పథకం ఆదర్శంగా నిలిచిందన్నారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంతోష్ కిరణ్ , లోకాసాని శ్రీధర్ రెడ్డి,మాజీ ఎంపీపీ జాని యాదవ్,మాజీ మున్సిపల్ చైర్మన్ దేవేందర్ నాయక్, పున్న వేంకటేశ్వర్లు, హన్మంతు వెంకటేష్ గౌడ్, కిన్నెర హరికృష్ణ, కొర్ర రాంసింగ్ నాయక్ పాల్గొన్నారు.

కాసుల స్టేషన్..?



ప్రజలకు రక్షణ కల్పించాల్సిన రక్షణ భటులు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. న్యాయం కోసం పోలీస్‌స్టేషన్‌కు వస్తే ముడుపులు చెల్లించుకోవాల్సిందే.... గతంలో ఓ కేసు విషయంలో రాజీ పడేందుకు బాధితునికే పెద్ద మొత్తంలో నగదు అప్పగించి ఇప్పుడు ఈ స్టేషన్‌లో ఆ సొమ్మును రికవరి చేసే పనిలో ఉన్నారు. ఫిర్యాదుదారుడితో పాటు ఫిర్యాదులో పేర్కొనబడిన వ్యక్తుల నుంచి ఇరువైపులా డబ్బులను వసూలు చేస్తూ యథేచ్ఛగా దందా కొనసాగిస్తున్నారు. నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో ఆ పోలీస్ స్టేషన్ నిత్యం రచ్చకెక్కుతుంది. అవినీతి ఆరోపణలు, భూదందాలు, సెటిల్‌మెంట్లు, అక్రమార్జన పేరిట నిత్యం పోలీసు అధికారులపై వేటు పడుతూనే ఉంది. తాజాగా సదరు పోలీసు అధికారిపై పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు రావడంతో ఉన్నతాధికారులు విచారణ చేపట్టినట్లు సమాచారం.

- ఆ స్టేషన్ పనితీరే వేరు
- పోలీసులపై
- అవినీతి ఆరోపణలు
- పోస్టింగ్ వచ్చిందంటే
- సస్పెండ్ కావాల్సిందే
- సొమ్ము రికవరీ పనిలో బాస్

నవతెలంగాణ- మిర్యాలగూడ

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో ఆ పోలీస్ స్టేషన్ అతి పెద్ద పోలీస్ స్టేషన్‌గా పేరొందింది. జిల్లాలోనే అతిపెద్ద మండలంగా ఆ పోలీస్‌స్టేషన్‌కు ఇద్దరు, ముగ్గురు ఎస్‌ఐలు ఉండాల్సి ఉన్నప్పటికీ ఒక్కరే ఉండడంతో ఆ అధికారి మాటే చెల్లుబాటు అవుతుంది. గతంలో సూర్యాపేట జిల్లాలోని ఓ పోలీస్‌స్టేషన్‌లో పనిచేసిన సమయంలో ఓ కేసు విషయంలో బాధితుడికి రూ.లక్ష డిమాండ్ చేయగా అందులో రూ.50వేలు ఇవ్వగా మిగిలిన రూ.50వేల కోసం బాధితునిపై ఆ బాస్ తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చారు. తప్పని పరిస్థితిలో ఆ బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా ఆ విషయం గుర్తించిన ఆ బాస్ నెల రోజులపాటు స్టేషన్‌కు సెలవు పెట్టి వెళ్లి ఆ ఏసీబీ కేసులో రాజీ పడేందుకు బాధితునికి పెద్ద మొత్తంలో డబ్బులు ఇచ్చారు. తిరిగి నల్లగొండ జిల్లా మిర్యాలగూడ సబ్ డివిజన్‌కు వచ్చి ఆ డబ్బులను రికవరి చేసే పనిలో భాగంగా వసూళ్లకు తెరలేపారు. మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో గతంలో పనిచేసిన ఓ స్టేషన్‌లో ఓ కేసు విషయంలో నిందితుడైన ఓ బడా కాంగ్రెస్ నాయకుడు పోలీసులకు దొరక్కుండా ఆ ఎస్‌ఐ తన ఇంట్లోనే ఆశ్రయం కల్పించినట్లు సమాచారం. ఆ సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉండడం రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేననే విశ్వాసంతో ఆ నాయకుడి ద్వారా కాసులు కురిపించే స్టేషన్‌కు బదిలీ చేయించుకోవాలనే ప్రణాళిక చేసి సక్సెస్ అయినట్లు సమాచారం. ఇప్పుడు ఆ బడా నాయకుడి కనుసనల్లోనే ఆ బాస్ విధులు నిర్వర్తిస్తున్నట్లు సమాచారం. అతను చెప్పిందే వేదంగా స్టేషన్‌లో నడుస్తుంది. ఆ అధికారికి ఓ కిందిస్థాయి సిబ్బంది దఫేదారిగా అవతారమెత్తి వసూళ్లకు తెరలేపారు. అక్రమ రేషన్‌దందాలు, ఇసుక అక్రమ రవాణాలో నెలవారి మామూలు పొందడంతో పాటు స్టేషన్‌కు వచ్చే ఏ ఫిర్యాదుపైనా విచారణ యాలన్నాముడుపులు ఇస్తే తప్పా విచారణ చేపట్టడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. సివిల్ కేసుల్లో కూడా డబ్బులు ఇచ్చిన వారివైపే మాట్లాడుతూ సెటిల్‌మెంట్లు చేస్తున్నారన్న ఆరోపణలు ఎదురవుతున్నాయి. ఇటీవల 30 వ్యవసాయ మోటార్లు చోరీ అయ్యాయన్న ఫిర్యాదు రాగా ఇప్పటివరకు ఆ కేసుపై పురోగతి సాధించలేదు. స్టేషన్‌కు రోజుకు 20 నుంచి 30 ఫిర్యాదులు వస్తుండడంతో వారి వద్ద నుంచి పెద్ద ఎత్తునే మామూళ్లు తీసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కేసు నమోదైతే చాలు స్టేషన్ బెయిల్ ఇవ్వాలంటే కనీసం రూ.12వేలు చెల్లించాల్సిందే. అందులో వసూలు చేసే దఫేదారికి రూ.2వేలు, సదరు బాస్‌కు రూ.10వేలు ముట్టజెప్పాల్సిందే. ఇటీవల ఆ స్టేషన్ పరిధిలో భూ వివాదంలో జోక్యం చేసుకున్న ఆ అధికారికి ఇరువర్గాల నుంచి రూ.2లక్షల వరకు వసూలు చేసి సెటిల్‌మెంట్ చేసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. జాతీయ రహదారిపై గొర్రెల మందను ఢీకొట్టిన సంఘటనలో కారు యజమాని సాఫ్ట్‌వేర్ ఉద్యోగికి సంబంధం లేకపోయినప్పటికీ అతని నుంచి రూ.20వేలు వసూలు చేసినట్లు పోలీసులే చర్చించుకుంటున్నారు. మండలంలోని ఓ గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో స్టేషన్ బెయిల్ కోసం రూ.12వేలు తీసుకున్న ఆరోపణలు ఉన్నాయి. ఈ అధికారి గతంలో పనిచేసిన స్టేషన్‌లో వివాహేతర సంబంధం కేసులో రూ.15లక్షలకు సెటిల్‌మెంట్ చేసి అందులో రూ.8లక్షలు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కాని సదరు బాధితురాలికి ఇప్పటివరకు ఆ డబ్బులు అందకపోవడంతో పరిహారం కోసం పోలీస్‌స్టేషన్ చుట్టూ తిరుగుతున్నట్లు సమాచారం. ఈ స్టేషన్ పరిదిలో జరిగిన దొంగతనం కేసులో రికవరి చేసిన సొమ్మును కోర్టులో డిపాజిట్ చేయగా కేసు ముగిసిన తరువాత కోర్టు నుంచి బాధితులకు వచ్చిన నగలకు బదులు రోల్డ్‌గోల్డ్ ఇవ్వడంతో సదరు బాధితుడు స్టేషన్‌కు వచ్చి నిలదీయగా లోలోపలే మేనేజ్ చేసినట్లు సమాచారం. ఓ కేసు విషయంలో కేసులో పేరును తొలగించేందుకు రూ.లక్ష డిమాండ్ చేయగా ఇవ్వకపోవడంతో అతనిపై అక్రమ కేసు పెట్టినట్లు చర్చ నడుస్తున్నది.

ఈ స్టేషన్‌లో పోస్టింగ్ - హూస్టింగ్ మామూలే

సబ్ డివిజన్ పరిధిలో ఉన్న ఆ పోలీస్ స్టేషన్‌కు చాలా డిమాండ్ ఉంది. పెద్ద మండలం కావడం అనేక గ్రామాలు ఉండడం ఆ స్టేషన్‌కు ఒకేఒక స్టేషన్ ఉండడంతో ఆ పోస్టుకు తీవ్ర పోటీ నెలకొంటుంది. పోస్టింగ్ కోసమే అధికారుల పెద్ద ఎత్తున ముడుపులు చెల్లించి వస్తారనే ఆరోపణలు ఉన్నాయి. తీరా పోస్టింగ్ తెచ్చుకున్నాక పెట్టిన డబ్బులను రికవరి చేసుకోవడంతోపాటు అదనంగా సంపాదించుకునే పనిలో ఉంటారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. అందులో భాగంగానే ఆ పోలీస్‌స్టేషన్‌లో పనిచేసిన ఎస్‌ఐలు అవినీతి ఆరోపణలతోనే వేటుపడి వెళ్లిపోయారు. సుమారు ఐదారుగురు ఎస్‌ఐలపై అవినీతి ఆరోపణలు రావడం అవి రుజువు కావడం వేటు పడడం జరిగింది. తాజాగా సదరు ఎస్‌ఐపై అవినీతి ఆరోపణలు రావడంతో ఆ శాఖలోనే లోపాయికారికంగా విచారణ చేసినప్పటికీ మేనేజ్ చేసుకున్నట్లు సమాచారం. ఇప్పటివరకు వేటు పడిన ఎస్‌ఐలందరు ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు కావడం గమనార్హం.

సబ్ డివిజన్ పరిధిలో పలు పోలీస్‌స్టేషన్లపై అవినీతి ఆరోపణలు ఉన్నాయని డీఎస్పీని వివరణ కోరడానికి ఫోన్‌లో ప్రయత్నించగా స్పందించలేదు.

వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమించాలి





- సీపీఐ(ఎం) నేతలు

నవతెలంగాణ-క్లాక్‌టవర్

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో భూమి, భుక్తి, విముక్తికై తదితర ప్రజాసమస్యలపై ఉద్యమించాలనిసీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి అయిలయ్యలు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో చాకలి ఐలమ్మ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని భాజపా హిందూ ముస్లిం పోరాటంగా వక్రీకరించడాన్ని తీవ్రంగా ఖండించారు. నాటి తెలంగాణ సాయుధ పోరాటమంతా వెట్టిచాకి దున్నేవాడికి భూమి కావాలని డిమాండ్తో సాగిందన్నారు. నాటి వీరతెలంగాణ స్ఫూర్తితో సమస్యలు లేని తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలతో పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం పరామర్శించి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని కోరారు. వ్యవసాయ పెట్టుబడుల సహాయం కోసం ప్రభుత్వం వెంటనే రైతు భరోసా నిధులను విడుదల చేయాలని కోరారు. దేశంలో ప్రజలకు కనీస మౌళిక సౌకర్యాలను కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు బండ శ్రీశైలం, సయ్యద్ హాశం, సిహెచ్ లక్ష్మినారాయణ, ఎం.డి. సలీమ్, పి. నర్సిరెడ్డి, గంజి మురళీదర్, దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, నలుపరాజు సైదులు, మన్నెం బిక్షం, కోట్ల అశోక్ రెడ్డి, బోల్లు రవీంద్ర కుమార్, ధనుంజయ్, సైదాచారి, బూతం అరుణకుమారి, గాదె నర్సింహ, నగేష్‌లి తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా అధ్వర్యంలో..




తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ వర్ధంతిని పట్టణ కేంద్రంలో ఐద్వా అధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఐద్వాజిల్లా ఉపాధ్యక్షురాలు, తుమ్మల పద్మపట్టణ కార్యదర్శి భూతం అరుణ కుమారి మాట్లాడుతూ. వీరనారి ఐలమ్మ తెలంగాణలో భూస్వాములు ,పటేల్, పట్వారిలకు దీటుగా నిలబడింది ఆత్మగౌరాన్ని పోరాట రణ నినాదాన్ని వినిపించింది దొరలను గడీల నుంచి వూరి కించిన వీర వనిత అని అన్నారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, బుచ్చమ్మ ఇందిరా, స్వరూప, క్రాంతి, మమత, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : చాకలి ఐలమ్మ పోరాటాన్ని స్ఫూర్తిగా



తీసుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ జిల్లా కమిటీ సభ్యులు మల్లు గౌతంరెడ్డి కోరారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల హక్కుల సాధన కోసం చాకలి ఐలమ్మ విరోచిత పోరాటం చేశారని చెప్పారు పేద బడుగు బలహీన వర్గాల కోసం ఆమె నడిపిన ఉద్యమాలు నేటికీ గుర్తున్నాయన్నారు. ఆమె ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అవుతా సైదులు నాయకులు పాల్గొన్నారు.

ఐద్వా అధ్వర్యంలో ..



పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ 15వ వార్డులో వీర నారి చాకలి ఐలమ్మ వర్ధంతిని ఐద్వా. ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా. జిల్లా అధ్యక్షురాలు పోలే బోయిన వరలక్ష్మి మాట్లాడుతూ రజాకార్ల గుండెల్లో గుబులు పుట్టించిన ధీర వనిత చాకలి. ఐలమ్మ అన్నారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన గొప్ప నాయకురాలు అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా. నాయకు రాళ్లు. వన్ టౌన్ అధ్యక్షురాలు మనుల అరుణ, మంగమ్మ లక్ష్మి, ఎల్లమ్మ పుల్లమ్మ మనీ, విజయ సుజాత, అలివేలు పద్మ తదితరులు పాల్గొన్నారు.

పట్టణకేంద్రంలో ఐద్వా ఆధ్వర్యంలో మంగళ వారం ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మచిత్రపటానికి ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరు గోవర్ధనా పూలమాలలు వేసి నివాలులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు జానకి దీప్తి, స్వరాజ్యం నిర్మల, సరిత, శోభ, నిర్మల, రుక్మిణి, రేణుక, వజ్రమ్మ , సుజాత, శైలజ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ :తెలంగాణా సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో భూమి, భుక్తి, విముక్తి, ప్రజాసమస్యలపై ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక నర్రా రాఘవరెడ్డి భవనంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని భాజపా హిందూ ముస్లిం పోరాటంగా వక్రీకరించడాన్ని తీవ్రంగా ఖండించారు. నాటి తెలంగాణ సాయుధ పోరాటమంతా వెట్టిచాకి దున్నేవాడికి భూమి కావాలని డిమాండ్ తో సాగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, సీనియర్ నాయకులు బచ్చుపల్లి ప్రకాశరావు, టౌన్ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, ఒంటె పాక కృష్ణ, అంబేద్కర్, ఆది మల్ల శ్రీను పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను కొనసాగిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎస్సార్ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చెరుకుపెద్దులు పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమలవేసి జోహార్లు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తన పంట పొలాలను కాపాడుకోవటంకోసం విస్నూర్ దొర గూండాలకు ఎదురొడ్డి కొంగునడుముకు చుట్టి కొడవలి చేతబట్టి సివంగిలా తిరగబడిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి,చింతపల్లి బయన్న,దండు రవి, కొప్పు శ్రవణ్,ఆమనగంటి వేణు, పల్ల అశోక్,మంద ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రజక సంఘం ఆధ్వర్యంలో


రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక మెయిన్ సెంటర్లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు యా సారపు శంకర్, నాయకులు లింగాల వెంకన్న, మాజీ సర్పంచ్ పన్నాల రంగమ్మ, కొండ వెంకన్న, యాసారపు వెంకన్న, గోలి పద్మ చెరుకు వీరయ్య పగిళ్ల వెంకన్న, అంబటి చిరంజీవి, చిట్యాల నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని మంగళవారం మండల కేంద్రంలో పార్టీలకతీతంగా రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పలువురు ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్,మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య,మహేశ్వరం సతీష్,మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య,మాజీ సర్పంచి నల్ల యాదయ్య, పగడాల లింగయ్య,పగడాల రఘు,కులుకులపల్లి యాదయ్య,వెంకటంపేట శేఖర్,సిలివేరి వెంకటేష్,గ్యార యాదయ్య,రామావత్ శ్రీను,ఎడ్ల ముత్తయ్య,ఈదా కాశయ్య,పునుగుటి శేఖర్,పగడాల పెద్ద అంజయ్య, ఓట్టికోటి శేఖర్,బుచ్చయ్య,చిలువేరు చంద్రయ్య, సిరిపంగి శ్రీనివాస్,గ్యార కాశయ్య,రాపోలు యాదగిరి, సోకయ్య,సాకలి చంద్రయ్య,పుప్పాల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

హాలియా : మండల కేంద్రంలోని పట్టణ చౌరస్తాలో మండల రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల రజక సంఘం అధ్యక్షులు నరం దాసు అంజయ్య మాట్లాడారు. రజక సంఘం నాయకులు రేపల్లె వెంకటేశ్వర్లు ఎడారి నరేష్, దాచేపల్లి శ్రీనివాస్, జానకి రాములు, శంకర్, జూపల్లి సతీష్ కుమార్, అనుముల మహేష్,జూపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కేతపల్లి : వీర నారి చాకలి ఐలమ్మ ఆశయాలు సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు అన్నారు.కేతేపల్లి మండల కేంద్రంలో ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ (చాకలి ఐలమ్మ) వర్ధంతి కార్యక్రమాన్ని పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్ద్ మర్రయ్య అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ర్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ సీనియర్ నాయకులు లకపాక రాజు మండల పార్టీ నాయకులు బండమీది అంజయ్య రమేషు మహిళా సంఘం నాయకులు కోదాటి లూయిసా గండమల్ల మరియమ్మ బొందే కోళ్ల అమృతమ్మ మండల శాంత గోగు లక్ష్మమ్మ మరియు ఇతర మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

దేవరకొండ : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మహిళాశక్తికి, బహుజన ధీరత్వానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం పట్టణంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలలో పాల్గొని ఆమె విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భూస్వాములపై గర్జించిన సివంగి చాకలి ఐలమ్మ అన్నారు. ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, బాబా,చంద్రమౌళి, పొట్ట మధు జెల్ల రేణు గౌడ్,ఇలియస్ పటేల్,ఆఫ్రోజ్,మేడం రాములు,వాడిత్య బాలు,గండూరి లక్ష్మణ్, జమిర్ బాబా,పగిడిమర్రి సతీష్,లెండల లక్ష్మీకాంత్,లోకేష్,శివ,తదితరులు పాల్గొన్నారు.



చింతపల్లి : చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మదనాపురం గేటు వద్ద చాకలి ఐలమ్మ విగ్రహానికి అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోరే సాయిరాం ,దేవరకొండ ఇన్చార్జి కూన యాదయ్య, బీజేపీ దళిత మోర్చా జిల్లా మాజీ)ఉపాధ్యక్షులు గదరి జంగయ్యఅన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూస్వాములపై గర్జించిన సివంగి చాకలి ఐలమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ రాజు మాల మహానాడు యువజన నాయకులు రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ ,లోకేష్,శివ,తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ వర్కర్స్, నాన్ పర్మినెంట్ ఎంప్లాయిస్ సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మలవీరారెడ్డి




నవతెలంగాణ - క్లాక్‌టవర్

కాంట్రాక్ట్ వర్కర్స్ ,నాన్ పర్మినెంట్ ఎంప్లాయిస్ సమస్యల పరిష్కారానికి దశల వారి ఆందోళన పోరాట కార్యక్రమాలను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం దొడ్డి కొమరయ్య భవన్లో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చింది. ఫిక్స్ టర్మ్ ఎంప్లాయ్మెంట్ సిస్టం వచ్చింది. 30శాతం అప్రెంటిసీలకు అవకాశం ఇచ్చారు. పరిశ్రమలలో వివిధ రకాల పేర్లతో అనేక రూపాల్లో వెట్టి చాకిరి చేయించు కుంటున్నారని విమర్శించారు. పర్మినెంట్, పార్ట్ టైం, కాంట్రాక్ట్, కమిషన్ బేస్డ్ ,క్యాజువల్, అప్రెంటిసి, ట్రైనీషిప్, ప్రొహిబిషన్ తదితర కొత్త కొత్త పేర్లతో పరిశ్రమలలో నియామకాలు చేసుకుంటున్నారన్నారు. వీరికి తక్కువ వేతనాలు ఇస్తూ అపాయింట్మెంట్ లెటర్స్ ,గుర్తింపు కార్డులు, పే స్లిప్పులు, ఈఎస్ఐ, పీఎఫ్, బోనస్, గ్రాడ్యుటీ లాంటి చట్టబద్ధ సౌకర్యాలు ఏమీ కల్పించడం లేదన్నారు. కార్మికుల సమస్యల అధ్యయనం కోసం ఈ నెల 11 నుండి 16 వరకు వివిధ ప్రాంతాల్లో ఉద్యోగులు కార్మికులను కలిసి సర్వే చేసి సమస్యలు గుర్తించి సంతకాల సేకరణ చేయాలని కోరారు. ఈ నెల 20 నుండి 26 వరకు అధికారులకు వినతి పత్రాలు, సమస్యలపై ముద్రించిన కరపత్రాల పంపిణీ, వివిధ సంస్థలలో గ్రూప్ మీటింగ్స్, సదస్సులు జరుపాలని, ఈనెల 28న జిల్లా కలెక్టరేట్ మహాధర్నా ,30న చలో హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఆ సంఘం ఉపాధ్యక్షులు డబ్బీకార్ మల్లేష్, ఎండి సలీం, అవుత సైదులు, జిల్లా సహాయ కార్యదర్శులు దండెంపల్లి సత్తయ్య, మల్లు గౌతమ్ రెడ్డి, ఏర్పుల యాదయ్య, జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణ చారి, జిల్లా కమిటీ సభ్యులు ఆదిమల్ల సుధీర్ ,పోలే సత్యనారాయణ, భీమ గాని గణేష్, వరికుప్పల ముత్యాలు, జేరిపోతుల ధనంజయ్, సలివోజు సైదాచారి, ఎల్లయ్య, ఎస్ కె బషీర్ ,పల్లె నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇష్టంగా చదివినప్పుడే లక్ష్యాన్ని చేరుకోవచ్చు

- సబ్ కలెక్టర్ నారాయణ అమిత్

నవతెలంగాణ- మిర్యాలగూడ



విద్యార్థులు ఇష్టంగా చదివినప్పుడే లక్ష్యాన్ని చేరుకోవచ్చని సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ అన్నారు.మీనా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఇండక్షన్ ప్రోగ్రాం లో భాగంగా మొదటి సంవత్సరం విద్యార్థినులకు సెట్టింగ్ అండ్ అచీవ్‌మెంట్ అనే అంశంపై సెమినార్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్జెక్టులపై అవగాహన పెంచుకొని ఇష్టంగా చదవాలన్నారు. డీఎస్పీ రాజశేఖర్ రాజు మాట్లాడుతూ విద్యార్థినులు ప్రస్తుత పరిస్థితులలో అఘాయిత్యాలను ముందుగానే పసిగట్టి వాటిని వీలైనంత మేరకు పోలీస్ వ్యవస్థకి తెలియ జేయాలన్నారు. డ్రగ్స్ , గంజాయి వల్ల కలిగే అనర్థాలపై వివరించారు. షీటీం ఎల్లవేళలా మీకు సహాయ సహకారాలు అందిస్తుందన్నారు దానికిగాను 100కుగాని లేదా ప్రయాణం చేసేటప్పుడు టీ సేఫ్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని ఆపద సమయంలో సమాచారాన్ని తెలియ జేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఎండి మహమ్మద్ అలీ, వన్ టౌన్ సిఐ కరుణాకర్ టూ టౌన్ సిఐ నాగరాజు, షీటీం మేనేజర్ తబిత, డైరెక్టర్ షహలాబూతుల్ వైస్ ప్రిన్సిపల్ వాణి, భారతి, పూజ, కరుణాకర్, మహేష్ అధ్యాపకులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

నవతెలంగాణ- వేములపల్లి

మండలంలో మూసి వాగు నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను మంగళవారం పోలీసులు పట్టుకున్నారు. మండలంలోని రావులపెంట గ్రామానికి చెందిన రెండు ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తుండగా సమాచారం తెలుసుకున్న పోలీసులు పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు.

నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేయాలి

- అన్ని ప్రదేశాల్లోనూ భారీకెడ్లు, క్రేన్లు ఏర్పాటు చేయాలి
- 16న మధ్యాహ్నం 3 గంటల నుండి రాత్రి 10 గంటల మధ్యలో నిమజ్జనం
- కలెక్టర్ నారాయణ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

వినాయక విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రానికి సమీపంలో జాతీయ రహదారి పక్కన ఉన్న వల్లభరావు చెరువు ను సందర్శించారు. వినాయక విగ్రహాలను వల్లభరావు చెరువులో నిమజ్జనం చేయనుండగా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి నిమజ్జనానికి తీసుకోవాల్సిన ఏర్పాట్లపై పరిశీలించారు. ఈ నెల 16న గణేష్ నిమజ్జనం నిర్వహిస్తుండగా, ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వల్లభరావు చెరువుతోపాటు ,14వ మైలురాయి, నాగార్జునసాగర్ బ్రిడ్జి కింద, ఇతర ప్రాంతాలలో జిల్లా వ్యాప్తంగా విగ్రహాల నిమజ్జనం జరిగే అన్ని ప్రదేశాలలో భారకేడింగ్ , క్రేన్లు ఏర్పాటు చేయాలని ఆర్ అండ్‌బి ఎస్ఈని ఆదేశించారు. వల్లభరావు చెరువుకు 9 ఫీట్ల కన్నా తక్కువ ఉన్న విగ్రహాలు నిమర్జనానికి వస్తాయని,16 న మధ్యాహ్నం 3 గంటల నుండి రాత్రి 10 గంటల మధ్యలో నిమజ్జనం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు తో పాటు, బందోబస్తు, పారిశుధ్యం వంటి కార్యక్రమాలు చేపట్టాలని మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్, ఎస్పీలకు విజ్ఞప్తి చేశారు. ఇరిగేషన్ అధికారులు వల్లభరావు చెరువు లో విగ్రహాలు నిమజ్జనం చేసేందుకు అవసరమైన నీటిని ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా డి-37,39 కాలువలతో పాటు అన్ని డిస్ట్రిబ్యూటర్ ఇలా కింద ఆయకట్టు చివరి భూములకు సాగునీరు వెళ్లే విధంగా చూడాలని ఆదేశించారు. ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ తాగునీటి చెరువుల్లో వినాయక విగ్రహాలు నిమజ్జనం చేయకుండా ఇతర ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఆర్ అండ్‌బి ఎస్ఈ సత్యనారాయణ రెడ్డి, ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, డీఎస్పీ శివరాం రెడ్డి, జిల్లా అగ్నిమాపక, మత్స్య, ట్రాన్స్‌కో అధికారులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనంలో నాణ్యతాప్రమాణాలు పాటించాలి

- జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి

నవ తెలంగాణ- త్రిపురారం

మధ్యాహ్న భోజనంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి ఆదేశించారు. మంగళవారం మండలంలోని కంపాసాగర్ తెలంగాణ ఆదర్శ పాఠశాల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను ఆకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్న భోజన వంటలను పరిశీలించి ఆహార పదార్థాలు రుచికరంగా వండాలని సూచించారు. నిత్య అవసరాల నిలువ చేసే స్టోర్ రూం ను పరిశీలించి వంట సామానులు ఎలా భద్ర పరిచారో చూశారు. అనంతరం తరగతుల వారీగా విద్యార్థుల హాజరు ను పరిశీలించి పాఠశాలకు గైరాజరైన విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ లో వివరాలు అడిగి తెలుసుకున్నారు . కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ విద్యార్థులకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహార పదార్థాలు అందించాలని, పాఠశాల ఆవరణలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. వీరి వెంట ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ బూరుగు నిర్మల, ప్రత్యేక అధికారిని విజయలక్ష్మి , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
బుధవారం | సెప్టెంబర్ 11, 2024 | www.navatelangana.com

ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి సన్మానం

నవతెలంగాణ-హుజూర్ నగర్



పట్టణంలోని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నివాసంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిని శాసనసభ అంచనాల కమిటీ చైర్‌పర్సన్‌గా నియమింపబడినందుకు హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానం చేశారు. భవిష్యత్తులో మరిన్ని పదవులను చేపట్టారని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి అజీజ్ భాష ఎం ఏ మజీద్ సమ్మెట సుబ్బరాజు పాశం రామరాజు జంజీరాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఏకరూప క్రీడాదుస్తులు పంపిణీ

నవతెలంగాణ-పెన్ పహాడ్



మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ.15 వేల విలువైన 30 ఏకరూప క్రీడా దుస్తులను పాఠశాల పూర్వ విద్యార్థి, మండలంలోని చీదెళ్ళ గ్రామ నివాసియైన దేశగాని శ్రీనివాస్ అందించారు. పాఠశాల పూర్వ విద్యార్థయిన శ్రీనివాస్ పాఠశాల విద్యార్థులకు ఏకరూప క్రీడా దుస్తులను అందించడం అభినందించదగ్గ విషయమని ప్రధానోపాధ్యాయులు అన్నారు. ఈ సందర్భంగా దాత దేశగాని శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోని పాఠశాల సీనియర్ ఉపాయులు కృష్ణప్రసాద్, రవి కుమార్ పాల్గొన్నారు.

భూమి ,భుక్తి కోసం పోరాడిన మహిళ వీరనారి చాకలి ఐలమ్మ



నవతెలంగాణ -సూర్యాపేట

తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో నేటి పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొరలకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. దున్నేవాడికి భూమి కావాలని, వెట్టిచాకిరి రద్దు చేయాలని, భూస్వామ్య విధానం రద్దు కావాలని, పేద ప్రజల హక్కులు రక్షించాలని చాకలి ఐలమ్మ పోరాటం చేశారని గుర్తు చేశారు. చాకలి ఐలమ్మ కౌలుకు తీసుకున్న భూమిని రక్షించుకునేందుకు దొరలకు వ్యతిరేకంగా పెద్ద పోరాటం చేశారని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ నిర్వహించిన పాత్ర మరువలేనిదన్నారు. ఆమె ఆశయ సాధన కోసం నేటితరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పల్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు జిల్లపల్లి నరసింహారావు, వీరబోయిన రవి, నాయకులు కోడి



ఎల్లయ్య,రమేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం పట్టణంలో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా మున్సిపాలిటీ కార్యాలయం ముందు ఉన్న ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు, జుట్టు కొండ బసవయ్య, పార్టీ టౌన్ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, షేక్ రెహమాన్, జి మరియన్న, సత్తిరెడ్డి, ఉపేందర్, తిరపయ్య, వెంకన్న, గురవయ్య ,శరభంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అగ్ర భాగాన నిలిచి పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అన్నారు.మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పల్లా సుదర్శన్, గడ్డం ఎల్లయ్య, జాజుగాల్ల ముత్తయ్య, ఓరుగంటి అంతయ్య, దేవరాజు, నర్సమ్మ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : తెలంగాణ వీరమాత చాకలి ఐలమ్మ అని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కొదమగుండ్ల నగేష్ అన్నారు. చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని నేరేడుచర్ల లోని ప్రధాన కూడలిలో రజక సంఘం పట్టణ అధ్యక్షుడు చిలకరాజు శ్రీను పట్టణ ప్రధాన కార్యదర్శి కొమర్రాజు వెంకట్,నేరేడుచర్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాల వేసిన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో, రాపోలు నవీన్, కుంకు తిరుపతయ్య, ఆకారపు వెంకటేశ్వర్లు, యల్లబోయిన సింహాద్రి, పిల్లుట్ల వెంకన్న రెడ్డిపల్లి బిక్షం, జిలకర రామస్వామి, కత్తి శ్రీనివాసరెడ్డి, కర్రీ సతీష్ రెడ్డి, తక్కెళ్ళ నాగార్జున, బాలరాజు, గుడుగుంట్ల వెంకన్న, భోనగిరి నాగమణి ఎడ్ల సైదులు పాల్గొన్నారు.

నూతనకల్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు అమరజీవి కామ్రేడ్ సాకలి ఐలమ్మ పోరాటం యువతకు ఆదర్శనీయమని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి అన్నారు మంగళవారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో ఐలమ్మ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు..ఈ కార్యక్రమంలో బొజ్జ శ్రీనివాస్, పులుసరి వెంకట ముత్యం, తోట్ల లింగయ్య పంతం వెంకన్న ఉప్పుల పరమేష్ రామాసాని శ్రీను బత్తుల తిరుమలేష్ బత్తుల రవి తోట్ల రాంబాబు చీమల మల్లేష్ గునిగంటి సతీష్ తదితరులు పాల్గొన్నారు

కోదాడ టౌన్: చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా కోదాడ మున్సిపాలిటీ కార్యాలయం ఎదురుగా గల ఐలమ్మ విగ్రహంకు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పాల్గొని నివాళులర్పించి మాట్లాడారు. భూమికోసం భుక్తి కోసం వ్యటి చాకిరి విముక్తికై జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ముఖ్య పాత్ర వహించింది అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, మాజీ ఎడమ కాలువ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, రజక పెద్దలు సట్టు నాగేశ్వరరావు, ఎల్లయ్య ,లింగయ్య ,సురేష్, నాగేందర్ ,పిల్లుట్ల కృష్ణయ్య ,డీ ఎస్ స్వామి ,పెద్దారపు నాగేశ్వరరావు, రమణయ్య, సట్టు శ్రీను, సాయి, సింహాచలం, వెంకన్న, మొదలు వారు పాల్గొన్నారు

చింతలపాలెం: వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో పోరాడుదామని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పల్లే వెంకటరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 39 వర్ధంతిని నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కందుల సుందర్ మౌలేశ్వర్ రెడ్డి, మెల్లచెరువు మండల కార్యదర్శి వట్టెపు సైదులు, గ్రామశాఖ కార్యదర్శి జంగాల పుల్లయ్య, మండల నాయకులు ఎస్కె జానిమియా, శీలం వెంకన్న, పూర్ణ చంద్రరావు, జంగల్మియా, కే శీను, కే భాస్కర్ రెడ్డి, యర్రము గోవింద్ రెడ్డి, పి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్ వెంకటేశ్వర్లు, వీరస్వామి పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ టౌన్: ఐలమ్మ సేవలు చిరస్మరనీయమని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి అన్నారు.



మంగళవారం పార్టీ కార్యాలయంలో ఐలమ్మ వర్ధంతిని నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం,కౌన్సిలర్ఇందిరాల త్రివేణి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు తొమ్మకొమ్మ యోన, చిన్నం వీరమల్లు, ఐలు జిల్లా నాయకులు పిన్నపరెడ్డి వెంకటరెడ్డి, పట్టణ కమిటీ సభ్యులు ఎలక సోమయ్య గౌడ్,శీలం వెంకన్న, రేపాకుల వెంకన్న,పాశం వీరబాబు, రేపాకుల వీరస్వామి, మీసాల వీరబాబు, శంబయ్య పాల్గొన్నారు.

మఠంపల్లి: మండలంలోని పెదవీడు గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రాజా,జిల్లా రజక సంఘం ఉపాధ్యక్షుడు దుగ్గి సైదులు, దుగ్గి శ్రీకాంత, పేరంచు వీరబాబు,పెద్దలు, సీతారాం రెడ్డి పాల్గొన్నారు.

సిద్ధమైన హైవే

- ప్రయాణికులకు తప్పిన ఇబ్బందులు
- కోదాడ టూ ఖమ్మం ప్రయాణం సులభం

నవతెలంగాణ కోదాడరూరల్



ఖమ్మం-కోదాడ జాతీయ రహదారి 365(ఏ) నిర్మాణ పనులు తుది దశకు చేరి సవారికి హైవే దాదాపు రెడీ అయినది. ఇప్పటికే వాహనాలు ఈ జాతీయ రహదారి గుండా ప్రయాణిస్తున్నాయి. కోదాడ నుండి 30 నిమిషాలలో ఖమ్మం రూరల్ గ్రామం అయిన వెంకటగిరి క్రాస్ రోడ్డు వరకు చేరుకోవచ్చు. భారతామాల పరియోజన ప్రాజెక్టు కింద రూ.1,039 కోట్ల బడ్జెట్ తో ఖమ్మం జిల్లా రూరల్ మండలంని వెంకటగిరి క్రాస్ రోడ్డు నుంచి కోదాడ శివారు దుర్గాపురం క్రాస్ రోడ్డు వరకు 31.800 కిలోమీటర్ల నిడివితో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి 65ను కలుపుతూ ఈ రోడ్డును నిర్మిస్తున్నారు. ఖమ్మం నుండి కోదాడ వెళ్లే గత రహదారి అనేక స్టాపులు ఉండడం వలన విపరీతమైన వాహనాల రద్దీ ఉండడంతో ప్రయాణం ఆలస్యం అయి గంటకు పైగా సమయం పట్టేది. అంతేకాకుండా ద్విచక్ర వాహనంపై వెళ్లే ప్రయాణికులకు దుమ్ము, ధూళి తో అనేక ఇబ్బందులు పడేవారు దీనకి తోడు పశువులు

ఎదురు వచ్చేవి, ప్రయాణికులు నరకయాతన పడేవారు. ముఖ్యంగా అత్యవసర వైద్య చికిత్స కోసం వెళ్లి రోగులకు సౌకర్యార్థంగా ఈ జాతీయ రహదారి ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఎక్కువగా హృద్రోహులు హార్ట్ ఎటాక్ సంబంధించిన రోగులు ఆంబులెన్సులలో అత్యవర చికిత్స కోసం వెళుతూ ఉంటారు. వారికి ఈ జాతీయ రహదారి గుండా వెళ్లడం వలన సమాయం ఆదాఅయి సమయానికి వైద్యం అంది ప్రాణాలు రక్షించవచ్చు అని పట్టణ వాసుల తెలుపుతున్నారు. అంతేకాకుండా కూరగాయల కోసం ఖమ్మం మార్కెట్ కి అనేక వాహనాలు కోదాడ నుండి వెళుతూ ఉంటాయి వారికి కూడా ఈ జాతీయ రహదారి ఎంతగానో ఉపయోగపడుతుంది అని వాహనదారులు తెలుపుతున్నారు.

కోదాడకు అలంకరణగా జాతీయ రహదారి జంక్షన్

కోదాడ శివారు దుర్గాపురం క్రాస్ రోడ్డు భారీ జంక్షన్ పట్టణానికి అలంకరణ గా మారింది. హైదరాబాద్ సిటీ తరహాలో 365 ఏ జాతీయ రహదారి పట్టణ శివారు ఫ్లై ఓవర్ తో రోడ్డు రౌండ్ గా తిరుగుతూ జాతీయ రహదారి 65ని కలవనున్నాయి. ఖమ్మం వైపు నుంచి వచ్చే భారీ వాహనాలు కిందకు దిగి ఏపీ, ఛత్తీస్ గడ్, తమిళనాడు, హైదరాబాద్, మిర్యాలగూడ అటు నుంచి గుంటూరు జిల్లాల వైపు అటుఇటుగా రాకపోకలు కొనసాగిస్తున్నాయి.

పట్టణంలో తగ్గనున్న ట్రాఫిక్ సమస్య

ఖమ్మం వైపు నుండి జాతీయ రహదారి గుండా వస్తున్న వాహనాలు బొజ్జ గూడెం తండా పట్టణానికి పాత రహదారి గుండా వస్తుంటాయి. ప్రస్తుతం నూతన జాతీయ రహదారి వలన వాహనాలు పట్టణానికి రాకుండా దుర్గాపురం క్రాస్ రోడ్డు ద్వారా హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారు వైపు వెళుతుంటాయి. దీంతో పట్టణానికి భారీ వాహనాల తాకిడి తగ్గి ట్రాఫిక్ సమస్యలు తగ్గుముఖం పడతాయి అని పట్టణవాసులు తెలుపుతున్నారు.

ఒక్క వాహనం కూడా ఎదురు రావడం లేదు: బి లక్ష్మీనారాయణ (కోదాడవాసి)

గతంలో ఖమ్మం వెళుతుంటే అనేక వాహనాలు ఎదురుగా వచ్చేవి అనేక ప్రమాదాలు జరిగేవి, ప్రస్తుతం జాతీయ రహదారి పడటం వలన ఒక్క వాహనం కూడా ఎదురు రావడం లేదు, చాలా సంతోషంగా ఉంది ఎలాంటి దుమ్ము దూళి లాంటి సమస్యలు కూడా లేవు. రాత్రిపూట వస్తుంటే మబ్బుల్లో వెళ్తూ చుక్కలు చూస్తున్నట్లుగా ఉంది అన్నారు.

నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తా



- ఎమ్మెల్యే మందుల సామేల్

నవతెలంగాణ -తుంగతుర్తి

తుంగతుర్తి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే సామేలు అన్నారు. మంగళవారం తుంగతుర్తి మండలం గొట్టిపర్తి గ్రామంలోని కేతిరెడ్డి ఆనకట్టతో పాటు గండ్లు పడ్డ కాల్వలు, పరిశీలించి మాట్లాడారు.ఇటీవల కురిసిన వర్షాలకు మండల పరిధిలోని కేశవాపురం వద్ద వాగు ఉధృతికి రాకపోకలు నిలిచిపోవడంతో అక్కడ బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని,కేతిరెడ్డి ఆనకట్ట పనులకు త్వరితగతిన నిధులను మంజూరు చేయించి ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకుంటామని అన్నారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని,రోడ్లు,నిధులు, నీళ్లను తీసుకువచ్చి ఈ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తానని అన్నారు. అదేవిధంగా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీచర్ల కొరత ఉందని తెలుసుకోవడంతో విద్యా వాలంటీర్లను నియమించి విద్యార్థులకు బోధన అందించేందుకు కృషి చేస్తానన్నారు.వర్షాలకు పాఠశాల బురదమయంగా మారుతుందని విద్యార్థులు తెలపడంతో పాఠశాలకు వచ్చేందుకు రహదారి నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు..ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ,డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల అధ్యక్షులు గోవర్ధన్, సుంకరి జనార్దన్, చిరంజీవి, రాంబాబు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు లెక్కలు ఇస్తే అధికారులు బలవుతారు

- ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

నవతెలంగాణ -మోతే



ఇటీవల వచ్చిన వరదలకు అధికారులు తప్పుడు లెక్కలు ఇస్తే బలవుతారని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నామవరం కూడలి ,రంగాపురం తండాల్లో దెబ్బతిన్న రోడ్లను, బ్రిడ్జిలను, పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరదల్లో నష్టపోయిన ప్రజల రైతుల వివరాలు వెంటనే అందించాలని అధికారులు కోరారు. ప్రజలను రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వం ముందుకు వస్తుంటేఈ వరదలు వచ్చి ప్రజలను రైతులను ప్రయాణికులను బాగా దెబ్బతీశాయని ఆవేదన వ్యక్తం చేశారు. పీఆర్ ఏఈ రంగారావు మాట్లాడుతూ తొమ్మిది రోడ్లు వర్ష ప్రమాదానికి దెబ్బతిన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి ,రాష్ట్ర కిసాన్ సెల్ కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మండల స్పెషల్ అధికారి సీతారాములు , తహసీల్దార్ సంఘమిత్ర ,ఎంపీడీవో ఆంజనేయులు ,వ్యవసాయ అధికారి అరుణ, మాజీ ఎంపీపీ ముప్పాని ఆశా శ్రీకాంత్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి పందిళ్ళపల్లి పుల్లారావు,ఆర్ఐ మనసురాలి నిర్మల ,నాయకులు మండ వ శ్రీను కారంగుల లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి



- ప్రత్యేక పూజలు నిర్వహించిన కౌన్సిలర్ బైరు శైలేందర్

నవ తెలంగాణ-సూర్యాపేట

వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని 37వ వార్డు కౌన్సిలర్ బైరు శైలేందర్ అన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక వార్డులో నాలుగవ రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు గణపతి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో తులతూగాలని ఆకాంక్షించారు. కుల మతాలకంగా అతీతంగా చిన్న పెద్ద అని తేడా లేకుండా సంబరంగా జరుపుకునే పండుగ వినాయక చవితి పండుగ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్నదాత రాచకొండ దయాకర్, రాములమ్మ శివ సాయి, ఈశ్వర్ సాయి, కమిటీ సభ్యులు రుద్రంగి రవి, గుణగంటి నాగేందర్, బైసన్ శ్రీనివాస్, ఖమ్మంపాటి మధు, శ్రీనివాస్, మహిత్ సాయి, అనంతుల సాయి, గుణగంటి సాయి, రాజు, మహేష్, శ్రీకాంత్, మహమ్మద్ ఫర్వేజ్, సోహెల్, మహేష్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

మురుగు కాలువ సమస్యపై అధికారుల విచారణ

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండలంలోని నాగుల పాటి అన్నారం గ్రామంలోని 9వ వార్డులో ఉన్న మురికి కాల్వ నీరు సాఫీగా క్రిందికి మూసిలోకి వెళ్లే వాగులోకి వెళ్లకుండా కొంతమంది వ్యక్తులు తమ పొలాలలోకి మురికి కాలువ నీరు వస్తుందనే సాకుతో మురికి కాలువకు అడ్డంగా కట్ట వేయడంతో ఆ నీరు వార్డులో గల ఇళ్లలోకి వెళ్లాయి. నీరంతా వీధిలో నిలిచి ఉండడంతో ప్రజలు వాహనాలు రాకపోకలకు ఇబ్బందిగా ఏర్పడింది. ఈ తతంగం గత ఆరు నెలలుగా కొనసాగుతుందని గ్రామస్తులు ఫిర్యాదు మేరకు మంగళవారం సంఘటన స్థలాన్ని ఎంపీడీవో వెంకటేశ్వరరావు, తహసిల్దార్ లాలునాయక్, ఎంపీఓ సంజీవలు పరిశీలించారు. మురికి నీటిని ఆపిన వారితో వారు మాట్లాడారు. గ్రామస్తులు చెప్పిన ప్రకారం గత 50 సంవత్సరాలుగా ఇదే కాలువ నుంచి మురికి నీరు వాగులోకి వెళుతుందని చెప్పినందున.. గతంలో ఉన్నట్లుగానే ఇట్టి మురికి నీటిని యధావిధిగా వాగులోకి వెళ్లే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మకంటి కృష్ణయ్య ఫీల్డ్ అసిస్టెంట్ పిట్టల వెంకన్న, వివిధ పార్టీల నాయకులు మేకపోతుల మట్టయ్య, బొలిశెట్టి పిచ్చయ్య, భిక్షమయ్య, లింగయ్య, బాదే శ్రీనివాస్, దేవులపల్లి లక్ష్మీనారాయణ, నకరికంటి లచ్చయ్య, పిట్టల ముత్తయ్య, సోమయ్య, చిట్యాల సతీష్, సైదులు, చెరువుపల్లి సాయి, పలువురు పాల్గొన్నారు.

వరద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-చిలుకూరు



వరద బాధితులకు ఎప్పటికప్పుడు ప్రభుత్వం నుండి అందే వసతులను అధికారులు జాప్యం చేయకుండా అందించాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నారాయణపురం పాలన గ్రామాల వరద బాధితులను మరోసారి పరామర్శించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత వారం రోజుల క్రిందట ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు నారాయణపురం ఊర చెరువు తెగిపోవడంతో ముంపు బాధితులను ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఆదుకుంటుందన్నారు ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహించకుండా బాధితులకు ఎప్పుడు అండదండగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ రెడ్డి మాజీ ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య మాజీ జెడ్పిటిసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గీత వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి హనుమంతరావు ఎడవెల్లి పుల్లారావు ఎస్. కె సోందుమియా గన్న అశోక్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

సమగ్ర నివేదికను నమోదు చేయాలి

నూతనకల్ :పాఠశాలల్లోని విద్యార్థుల సమగ్ర నివేదికను నమోదు చేయాలని మండల విద్యాశాఖాధికారి బి.రాములు నాయక్ ప్రధానోపాధ్యాయులను సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం నమోదైన విద్యార్థుల నమోదు తో పాటు గత సంవత్సర విద్యార్థులను సమగ్ర నివేదికలో నమోదు చేయాలన్నారు. ఈ నివేదిక అనుసారమే కేంద్ర ప్రభుత్వంవిద్యార్థులకు అందించే మౌలిక వనరులు, ఇతర సామాగ్రి చేకూరుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

గుండె పోటుతో ప్రాతికేయుడు మృతి

నవతెలంగాణ-మునగాల



మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు గాయం శ్రీని వాసరెడ్డి(50) సోమవారం రాత్రి హఠాత్తుగా గుండెపోటుతో మృతి చెందారు. శ్రీనివాస్ రెడ్డి అకాల మృతికి ఎంజిఎల్ ప్రెస్ క్లబ్ సభ్యులు తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. శ్రీనివాస్ రెడ్డి వృత్తిరీత్యా ప్రైవేటు కాలేజీ లెక్చరర్‌గా పాఠశాల ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. పాత్రికేయుడుగా పని చేస్తూ మండల వ్యాప్తంగా అనేక మందికి సుప రిచితులు గా వున్నారు. ఈ కార్యక్రమంలో మునగాల ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు అలుగుబెల్లి వెంకటరెడ్డి, తాటికొండ శ్రీనివాస్, ఎస్ నరసింహారావు,కాంచాని కృ ష్ణమూర్తి,వల్లోజు శివ, అనంతుల కృష్ణ, పసుపులేటి వెంకటేశ్వర్లు, సిహెచ్ సీతారాం, కందిబండ హరీష్ పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ ఆశయాలను, స్ఫూర్తిని కొనసాగించాలి

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవ తెలంగాణ- సూర్యాపేట కలెక్టరేట్



చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిని కొనసాగించుటకు అందరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని, చాకలి ఐలమ్మ చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆనాటి పాలకులు ఏ విధంగా ప్రజలను హింసించారో తన పోరాటం ద్వారా ప్రపంచానికి తెలిపిన వీర వనిత చాకలి ఐలమ్మ అని తెలిపారు. చాకలి ఐలమ్మ ధైర్యాన్ని స్ఫూర్తిగా తీసుకొని పోరాడాలని,సమాజంలో మహిళలు ముందుకు వచ్చినప్పుడు అసలైన చైతన్యం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ అభివృద్ధి అధికారి అనసూయ ,డిటిఓ రవికుమార్, డిడబ్ల్యూఓ నరసింహారావు, టీఎన్జీవో సెక్రటరీ దున్న శ్యామ్, డి సి డి ఓ లత, డిఇఓ అశోక్ ,డిటిడిఓ శంకర్, చాకలి ఎస్సీ సాధన కమిటీ చైర్మన్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ నాగయ్య,రజక ఉద్యోగుల సంగం రాష్ట్ర వైస్ ప్రసిడెంట్ ఎం.అచ్చయ్య,జిల్లా అధ్యక్షులు ఉపేందర్, రజిత ఉద్యోగుల జిల్లా వైస్ ప్రెసిడెంట్ జై సైదులు, చాకలి ఎస్సీ సాధన కమిటీ మహిళా నాయకురాల్లు ఏ పద్మ, సిహెచ్ యాక లక్ష్మి, కే నిర్మల, బి శైలజ,ప్రజాసంఘాలు,సిబ్బంది పాల్గొన్నారు.

వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి



- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు

నవతెలంగాణ-కోదాడ రూరల్

అకాల వర్షాలతో నష్టపోయిన ప్రజలను రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో వరధ బాధితులకు విరాళాలు వసూలు చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంకా చర్యలు ముమ్మరం చేయాలని అనేక చోట్ల కూడు గుడ్డ మంచినీళ లేక అలమటిస్తున్న ప్రజలను ఎవరూ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సహాయం అందనటువంటి పేద ప్రజలు రైతులు హరిగోశపడుతున్నారని అర్హులైన పేదలను గుర్తించి సర్వం కోల్పోయినవారికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని పూర్తిగా కోలుకునేంతవరకు వారి బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు గంట నాగరాజు, లింగయ్య, సైదులు ,వెంకన్న ప్రసాదు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

వాగులో మొసలి ప్రత్యక్షం

నవతెలంగాణలి-చింతలపాలెం



మండల పరిధిలోని గుడి మల్కాపరం గ్రామ వాగులో మొసలి ప్రత్యక్షమైన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు దాన్ని వీడియోలు, పొటోలు తీస్తు సోషల్ మీడియాలో పెడుతున్నారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు బారి వరద పొటేత్తడంతో పులిచింతల ప్రాజెక్టు వరద ప్రవాహం, నాగార్జున సాగర్ నీళ్లు రావడం వల్ల పొలాల్లో, వాగుల్లో మొసళ్ళు, వాటి పిల్లలు కనిపిస్తున్నాయని కొందరు రైతులు తెలుపుతున్నారు. మొసల్లు, పులిచింతల ప్రాజెక్టు వద్ద ఇంకా ఎక్కువ సంఖ్యలో మొసల్లు ఉండవచ్చని పర్యాటకులు నీటిలోకి దిగవద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
బుధవారం | సెప్టెంబర్ 11, 2024 | www.navatelangana.com

అంగన్వాడీలకు నాణ్యమైన ఆహారం అందించాలి



- జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

అంగన్వాడీ కేంద్రాలకు నాణ్యమైన ఆహార పదార్థాలను పంపిణీ చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి అన్నారు. మంగళవారం మండల పరిధిలో బొల్లిపల్లి, అనంతారం సెక్టార్‌లోని అంగన్వాడి కేంద్రాలను సందర్శించి మాట్లాడారు. భువనగిరి ప్రాజెక్టు పరిధిలో ఉన్న బొల్లెపల్లి సెక్టార్‌లోని అనంతారం 1, 2 బీబీ నగర్ సెక్టార్లో గూడూరు 1, 2 బీబీ నగర్ 2, 6 అంగన్వాడీ కేంద్రాలను ఆమె సందర్శించి ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సేవలు అందించాలన్నారు. పలు సూచనలు చేశారు. అంగన్వాడీ టీచర్లు ఆయాలు, తమ విధులలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని టీచర్లను ఆయాలను అదేశించారు. ఇట్టి కార్యక్రమంలో సీడీపీవో శైలజ సూపర్వైజర్ టీచర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంప్యూటర్లు బహూకరణ

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని వెల్లంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి 2, (1996-97) బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు 2 కంప్యూటర్లు, పారిశ్రామికవేత్త తూడి మురళీధర్ 1 మొత్తం రూ.1.20 లక్షల విలువైన ఐదు కంప్యూటర్లను మంగళవారం పాఠశాలకు బహూకరించారు. ఈ సందర్భంగా ఎడ్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యతోనే అన్ని లభిస్తాయన్నారు. దాతలు సహకారం మరువలేనిదని ప్రధానోపాధ్యాయులు తంగేళ్ల సురేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత కూరేళ్ల విఠలాచార్య, తూడి మురళీధర్, 1996-1997 బ్యాచ్ కు చెందిన విద్యార్థిని విద్యార్థులు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బునాదిగాని కాల్వను పూర్తిచేసి గోదావరి జలాలు అందించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్
- సీపీఐ(ఎం) మోటార్ సైకిల్ యాత్రను ప్రారభం

నవతెలంగాణ-అడ్డగూడూర్

బునాధిగాని కాల్వ పనులను పూర్తి చేసి గోదావరి జలాలను అందించాలని జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. మంగళవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అడ్డగూడూరు మండల కేంద్రంలో మోటార్ సైకిల్ యాత్రను ప్రారంభించి మాట్లాడారు. బునాదిగాని కాలువ పూర్తి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వలన బునాదిగాని కాలువ (ధర్మారం కాలువ) 2006లో శంకుస్థాపన చేసి 18 ఏళ్ళు గడిచినా పూర్తిస్థాయి నిర్మాణం చేయలేదని అన్నారు. 260 కోట్ల వ్యయంతో బునాదిగాని కాలువ ప్రతిపాదన చేసి కేవలం 33 కోట్లతో నామమాత్రపు పనులు చేసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. 98 కిలోమీటర్ల పొడవున ప్రారంభమైన బునాదిగాని కాలువ పనులు నేటికీ నత్తనడకన నడుస్తున్నాయి తప్ప కాలువను పూర్తి చేయడంలో అధికారులు పూర్తిగా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. గత రెండు దశాబ్దాలుగా అడ్డగూడూరు ప్రాంత ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించడంలో అలాగే బునాది గాని కాలువను పూర్తి చేయడంలోనూ ఈ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేష్ , జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి , చంద్రారెడ్డి, గుండాల మండల కార్యదర్శి మధ్య పురం రాజు , వలిగొండ మండల కార్యదర్శి సిరిపంగి స్వామి, మోత్కూరు మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు , రైతు సంఘం నాయకులు పైళ్ల యాదిరెడ్డి , అడ్డగూడూరు మండల కార్యదర్శి అనిల్, సిపిఎం మండల సీనియర్ నాయకులు వల్లంబట్ల శ్రీనివాసరావు , సిపిఎం పార్టీ నాయకులు , రైతులు తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూర్(ఎం)



మోత్కూరు..

మోత్కూర్: పాలకులు నిధులు కేటాంచి, బునాదిగాని కాల్వ వెంటనే పూర్తి చెయ్యాలని, లేని పక్షంలో, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాలు ముట్టడిస్తామని, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జాహంగీర్ గారు ప్రభుత్వాన్ని హెచ్చరించ్చారు. బునాది గాని కాల్వ పూర్తి చెయ్యాలని, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన బైకు ర్యాలీ మోత్కూర్ చేరుకున్నారు, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులార్పించారు. ఇచ్చిన గడువు లోపు పూర్తి చేయక పోతే, ఎమ్మెల్యే క్యాపు కార్యాలయం ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించ్చారు చేశారు. ఈ కార్యక్రమం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ రాములమ్మ, రైతు సంఘం నాయకులు పైళ్ల యాదిరెడ్డి, టౌన్ కార్యదర్శి కూరపాటి రాములు, వలిగొండ, భువనగిరి, గుండాల, అడ్డగూడూర్ మండలాల కార్యదర్శిలు, సిరిపాంగి స్వామి, దయ్యాల నర్సింహా, మద్దెపురం రాజు, బుర్ర అనిల్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి లోడియా రాజు, డివైఎఫ్ఐ నాయకులు గడ్డం వెంకటేష్, ప్రజా సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాలు, వనం ఉపేందర్, మద్దెల రాజయ్య,దడిపల్లి ప్రభాకర్, మెతుకు అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు (ఎం): జిల్లాలోని బునాదిగాని కాల్వ నిర్మాణానికి నిధులు తేవడంలో జిల్లా గత ప్రజాప్రతిని, ప్రస్తుతం ఉన్న ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వహించడమే బునాది గాని కాల్వ అసంపూర్తిగా నిలిచిపోయి కాల్వపట్ల శాపంగా మారిందని ఎండి.జహంగీర్ అన్నారు. సీపీఐ(ఎం)జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన మోటార్ సైకిల్ యాత్ర మండలంలోని పుల్లాయిగూడెం, కూరెళ్ల పల్లెర్ల, సిద్దాపురం, ఆత్మకూరు, తిమ్మాపురం, సర్వ పల్లి గ్రామాల్లోయాత్ర నిర్వహించి అసంపూర్తిగా ఉన్న బునాది గాని కాల్వను యాత్ర బృందం సందర్శించి పరిశీలించారు. అలాగే ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఐలమ్మ విగ్రహానికి యాత్ర బృందం సభ్యులతో కలిసి పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నేడు కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాలో రాజకీయాలకు అతీతంగా అందరూ పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరు బాలరాజ్ గౌడ్ కల్లూరి మల్లేశం, దాసరి పాండు జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయ రాములు గౌడ్, బొల్లు యాదగిరి, గుండు వెంకన్న ప్రజా సంఘాల జిల్లా నాయకులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, నరసింహులు, సిరిపంగి స్వామి పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం, పార్టీ డివిజన్ నాయకులు రచ్చ గోవర్ధన్, గోపాల్ రెడ్డి, పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి లు రాచమల్ల సత్తయ్య, గున్నబోయిన స్వామి, తుమ్మల గూడెం యాదయ్య మండల నాయకులు భాషాబోయిన రాములు, బుగ్గయ్య, నాయని కృష్ణారెడ్డి, ఎండి హైమద్, తుమ్మల సత్యనారాయణ రెడ్డి, యాదిరెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి

భువనగిరి: బునాదిగాని కాల్వ పనులు పూర్తి చేయలని, కాల్వను లోతు, వెడల్పు పెంచాలని మూసి ప్రక్షాళన చేయాలని గోదావరి జలాలను తరలించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, రైతులు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు.

పాలకులు సిగ్గుపడాలి: సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

18 ఏళ్లలో మూడు పాలక ప్రభుత్వాలు మారినా బునాదిగాని కాలువను పూర్తి చేయలేక పోయినందుకు పాలకులు సిగ్గుపడాలని చిన్న నీటి వనరులలో కమీషన్లు దొరకవని బునాదిగాని కాలువ పనులను పెండింగ్లో పెడుతున్నారా అని ప్రశ్నించారు. 500 కోట్ల రూపాయలతో పునాదిగాని కాలువ భీమ లింగం కాల్వ ధర్మారెడ్డి కాలువ పిలాయి పెల్లి కాలువలు పూర్తి చేయవచ్చు. సుమారు లక్ష ఎకరాల సాగు పెరిగే అవకాశం ఉందన్నారు. నేడు బునాది గాని కాలువ సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే మహా ధర్నాను ప్రజలు రైతులు మేధావులు స్వచ్ఛంద సంస్థలు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

వ్యవసాయ కూలీలు రోగాల పాలవుతున్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ

మూసీ రసాయన కాలుష్య నీటితో ఈ ప్రాంత వ్యవసాయ కూలీలు రోగాల పాలవుతున్నారు. అనేక రకాల చర్మ వ్యాధులకు క్యాన్సర్ లాంటి ప్రమాదకరమైన వ్యాధులకు గర్భవిచ్ఛిన్నం లాంటి జీవవైవిద్యానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మూసి ప్రక్షాళన చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే పనులు ప్రారంభించాలి. మూసి రసాయనాలను శుద్ధిచేసి గోదావరి జలాలను ఈ ప్రాంతానికి అందజేయాలి. మూసి పరివాహక ప్రాంతంలోని గ్రామాలలో ఇంటింటికి సర్వే నిర్వహించి ప్రజలకు వచ్చే రోగాలను తెలుసుకోవాలి. మెడికల్ క్యాంపు నిర్వహించాలి వారికి అవసరమైన చికిత్స తమ్ముగా చేసి మందులు అందించాలి.

సంగ్యా తండా ద్వారా గోదావరి జలాలను తరలించాలి: రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు



కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా బస్వాపురం రిజర్వాయర్కు వచ్చే కాలువను సంగ్యా తండా వద్ద కెనాల్ ఏర్పాటు చేసి గోదావరి జలాలను వడపర్తి కత్వాలోకి చేర్చాలి. బీబీనగర్, భువనగిరినగిరి తోపాటు మూసి పరివాహక ప్రాంతమంతా తాగు తాగునీరు అందించాలి. మూసి కాలుష్య రసాయన నీటితో భూసారము తగ్గుతుంది రైతుల పంట దిగుబడి తగ్గి రైతులు నష్టపోతున్నారు ఈ ప్రాంతంలోని రైతులు ప్రజలు సోమాలియా ప్రాంత ప్రజలు మాదిరిగా మారకమునుపే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

సంగేం నుండి భీమలింగం కాలువలోకి నీటిని తరలించాలి: సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరు మల్లేశం



వలిగొండ మండలం సంగేం నుండి భీమలింగం కాలువలోకి మూసి నీటిని తరలించాలి. ఎర్రంబెల్లి గ్రామము, ఏడుమోట్ల బావి నుండి గోదావరి జలాలను పైల్వానుపురం చెరువులోకి తరలించాలి చెరువులు రిజర్వాయర్ గా మార్చాలి జలాల శుద్ధితోటే నీటి సమస్యతో పాటు మత్స్యకారులు తదితర వృత్తిదారుల జీవితాలు బాగుపడతాయి.

చిన్న నీటి వనరుల పనుల కోసం నిధులు కేటాయించాలి: సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు



మూసి పరివాహక ప్రాంతానికి అనుసంధానంగా ఉన్న పలు చిన్ననీటి కాలువలకు రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించాలి. పనులు వేగవంతంగా పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని మరింత సస్యశ్యామలంగా మార్చాలి. కాలుష్య రసాయనరహిత నీటిని అందించినట్లయితే ఇక్కడి పంటలు నాణ్యముగా ఉంటాయి. ఒకవైపు పరిశ్రమల కాలుష్యం మరోవైపు మూసి కాలుష్యంతో ఇక్కడి కార్మికులకు అనేక రకాలుగా చర్మవ్యాధులు శ్వాసకోశ వ్యాధులు, తలనొప్పులు, కీళ్ల నొప్పులు, వస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న ప్రమాదము మరింత పెరిగే అవకాశం ఉంది. ప్రభుత్వం వెంటనే చొరవ చూపెట్టి మూసిని త్వరతగతిన ప్రక్షాళన కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేయాలి.

వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది: కుడిలేటి సాంబయ్య



మూసీ ప్రక్షాళన చేసి బునాదిగాని కాలువ ద్వారా నీటిని పాటి మట్ల గ్రామములోని ఊర చెరువుకు నీరందిస్తే ఈ ప్రాంతంలోని వేల ఎకరాలకు సాగునీరు వస్తుంది. సిపిఎం మోటార్ సైకిల్ యాత్ర ద్వారా మరిన్ని విషయాలు పాలకులు ఓట్లప్పుడు స్పందించడం కాకుండా ప్రజల సమస్యలను తెలుసుకొని, కనీసం పోరాటం చేసే వారి సూచనలు తెలుసుకొని పరిష్కరించాలి.

మోటకొండూర్: పాలకులు నిధులు కేటాంచి, బునాదిగాని కాల్వ వెంటనే పూర్తి చెయ్యాలని, లేని పక్షంలో, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాలు ముట్టడిస్తామని ఎండీ జాహంగీర్ ప్రభుత్వాన్ని హెచ్చరించ్చారు. బునాది గాని కాల్వ పూర్తి చెయ్యాలని చేపట్టిన బైకు ర్యాలీ ముత్తి రెడ్డిగూడెం చేరుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం పార్టీ మోటకొండూరు మండల కార్యదర్శి బొలగాని జయరాములు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ రాములమ్మ, రైతు సంఘం నాయకులు పైళ్ల యాదిరెడ్డి, టౌన్ కార్యదర్శి కూరపాటి రాములు, వలిగొండ, భువనగిరి, గుండాల, అడ్డగూడూర్ మండలాల కార్యదర్శిలు, సిరిపాంగి స్వామి, దయ్యాల నర్సింహా, మద్దెపురం రాజు, బుర్ర అనిల్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లోడియా రాజు, డీవైఎఫ్ఐ నాయకులు గడ్డం వెంకటేష్, ప్రజా సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాలు, వనం ఉపేందర్, మద్దెల రాజయ్య,దడిపల్లి ప్రభాకర్, మెతుకు అంజయ్య, శాఖ కార్యదర్శి కొమ్మగాని దశరథ. భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఈర్ల మైసయ్య వీసం అంజయ్య, పోచయ్య రాయపల్లి అంజయ్య పాల్గొన్నారు.



మోటకొండూరు.



వెంకటరెడ్డి జన్మదినం సందర్భంగా అన్నదానం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మండలంలోని బిఎన్ తిమ్మాపురం గ్రామానికి చెందిన యువజన నాయకులు ఎడ్ల వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా వెంకట్ రెడ్డి దంపతులు భువనగిరిలోని స్వర్ణగిరి దేవాలయంలో పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బిఎన్ తిమ్మాపురంలోని గ్రామ పంచాయతీ గణేష్ ఉత్సవ కమిటీ వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామస్థులకు అన్నదానం నిర్వహించారు. ఎ.వి.ఆర్ యువసేన ఆధ్వర్యంలో ఆయన అభిమానులు టేకులసోమరాం వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించి, వేములకొండ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు అర్చనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి. సమిఉద్దీ, మోర నర్సి రెడ్డి, మాజీ ఎంపిటిసి శారద ఆంజనేయులు యాదవ్, మాజీ ఉపసర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి, మోర రాం రెడ్డి,దొంకేన అశోక్, వళ్ళందస్ పరమేష్,అన్నెపు శ్రీశైలం, ఎం డి బాబా, జూపల్లి నర్సింహ,ఎండీ షాబీర్, కైతపురం ఆంజనేయులు, నకిరేకంటి పాండు, అనీల్ పాల్గొన్నారు.

ఐఐహెచ్‌టీని పోచంపల్లిలోనే ఏర్పాటు చేయాలి

- మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, పైల డిమాండ్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీని పోచంపల్లిలోనే ఏర్పాటు చేయాలని ఆలేరు, భువనగిరి మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, పైల్ల శేఖర్ రెడ్డిలు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రహదారి బంగ్లాలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, వివరాలను వెల్లడించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో కేంద్ర ప్రభుత్వం హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కమిషనర్, టెక్స్టైల్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పోచంపల్లిలోని కనుముక్కల గ్రామానికి వచ్చి ఈ స్థలాన్ని పరిశీలించి, కళాశాల కోసం ఎంపిక చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హాయంలో కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా మంజూరైన టెక్స్టైల్ కళాశాలను పోచంపల్లిలోనే ఏర్పాటు చేయాలని, రంగారెడ్డి జిల్లాకు తరలించడానికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో కాకుండా ఐఐహెచ్‌టి కళాశాల తరగతులను పోచంపల్లిలోనీ కనుముక్కల గ్రామంలో నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అమరేందర్, పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, మండల అధ్యక్షులు జనగాం పాండు, ఇట్టబోయిన గోపాల్, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, కస్తూరి పాండుతో పాటు బిఆర్ఎస్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో వంట సామగ్రి అందజేత

నవతెలంగాణ-బీబీనగర్

మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గుర్రలదండి పరిసర తండాలో పలువురు పేద రైతులు నష్టపోవడం జరిగింది. అలాంటివారికి మంగళవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరవున టార్పలిన్ కవర్లు, అలాగే వంట సామాగ్రి లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ వైస్ చైర్మన్ దిద్ది బాలాజీ డివిజన్ కమిటీ చైర్మన్ సద్ది వెంకటరెడ్డి, జిల్లా కమిటీ డైరెక్టర్లు శేక్ హమీద్ పాష, జంపాల అంజయ్య, డివిజన్ కమిటీ డైరెక్టర్లు రామ్ రెడ్డి, కవిత, తోపాటు రైతులు పాల్గొన్నారు.

సదరం సమస్యలను పరిష్కరించాలని డీఆర్డీఓకు వినతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



యాదాద్రి భువనగిరి జిల్లా సదరం క్యాంపులో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మంగళవారం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డికి వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ధరణీకోట నర్సింహ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సదరం నిరంతర ప్రక్రియలో భాగంగా స్లాట్ బుకింగ్ చేసుకున్న వారికి చాలా మందికి సమాచారం (మెసేజ్) రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆయన అన్నారు. బోయిన్ పల్లి ఆసుపత్రి నుంచి పొందిన సర్టిఫికెట్‌లను జిల్లా ఆస్పత్రిలో డాక్టర్లు నిరాకరించడంతో, మానసిక వికలాంగులు, విభిన్న తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, డాక్టర్లు వైఖరిని మార్చుకోవాలని ఆయన అన్నారు. సదరం క్యాంపు జరిగే జిల్లా ఆసుపత్రి వద్ద వికలాంగుల సౌకర్యార్థం వీల్ చైర్, బెంచీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న గ్రీవెన్స్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్కే షబ్బీర్ అలీ, జిల్లా నాయకులు జాగిల్లాపురం అయిలయ్య మచ్చ ఉపేందర్, అనంతుల ఎల్లారెడ్డి లు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే సునీత పరామర్శ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండల కేంద్రంలో కాసులబాధ హరిబాబు ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆలేరు మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీత మంగళవారం మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. కుమారుడు బన్నీ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్ , కౌన్సిలర్లు ,వార్డు అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ

- జిల్లావ్యాప్తంగా ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాలు

భువనగిరి కలెక్టరేట్: చాకలి ఐలమ్మ వర్ధంతిని జిల్లా కలెక్టరేటు సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్షాలోమ్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యాదయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ యశోద, జిల్లా పంచాయితీ అధికారి సునంద, జిల్లా ట్రెజరీ అధికారి సంపూర్ణ, ఎస్.సి. కార్పోరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు శ్యాంసుందర్, జిల్లా షెడ్యూలు కులాల అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్ ప్రసాద్, జిల్లా ఉద్యోగుల జె.ఎ.సి. అధ్యక్షులు మందడి ఉపేందర్ రెడ్డి, రజక సంఘం సభ్యులు రత్నపురం పద్మ, జూపల్లి నగేష్, శివకుమార్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



భువనగిరి కలెక్టరేట్..

రాజాపేట: చాకలి ఐలమ్మ వర్ధంతిని మంగళవారం మండల పరిధిలోని పారుపల్లి గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథిగా హాజరైన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఐలమ్మ చూపిన తెగువ తెలంగాణ సమాజానికి స్ఫూర్తి దాయకమన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల కార్యదర్శి రాచమల్ల భాస్కర్, రజక సంఘం నేతలు తాడూరి రవి, రాచమల్ల అంజయ్య, రాచమల్ల పరశురాములు, రాచమల్ల వెంకటేష్, అఖిలపక్ష నాయకులు మోత్కుపల్లి నవీన్ కుమార్, జూకంటి జానకి రాములు, బర్మ శ్రీశైలం, బుడిగె కరుణాకర్, కడారు కృష్ణ, పుప్పాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



రాజాపేట

ఆలేరుటౌన్ : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, చాకలి ఐలమ్మ జీవితాన్ని, నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని, సిపిఐ ఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతి సందర్భంగా, జిల్లా ప్రజా పరిషత్ స్కూల్ వద్ద ఐలమ్మ విగ్రహానికి పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ మోరిగాడి చంద్రశేఖర్, సిఐటియు నాయకులు మోరిగాడి రమేష్ ,వడ్డేమాన్ బాలరాజు, రైతు సంఘం నాయకులు ఘనగాని మల్లేశం ,మోరిగాడి అశోక్ ,డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ నాయకులు వడ్డేమాను విష్ణు ,బోనగిరి గణేష్ ,కాసుల నరేష్, మాదాని నవీన్, ఎర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

అలాగే జడ్పీహెచ్ఎస్ స్కూల్ దగ్గర చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చేర్మెన్ వస్పరి శంకరయ్య, బి ఆర్ ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, వైస్ చేర్మెన్ మొరిగాడి మాదవి వెంకటేష్ గౌడ్, ఎఏంసి మాజీ చేర్మెన్ జుకంటి శెంకర్,3వ వార్డు కౌన్సిలర్ బేతి రాములు, ఆడెపు బాలస్వామి, జల్లి నర్సిములు, పాశికంటి శ్రీను,పత్తి వెంకటేష్, బీజని మధుకుమార్, దయ్యాల సంపత్, నారాయణ సిద్దులు, చింతకింది సిద్దులు, ఆలేటి అజయ్,మోర్తల సంతోష్ రెడ్డి, బోడపట్ల రాజు,చిట్టిమిళ్ల సిద్దులు,మహిళా నాయకురాలు ఆలేటి అరుణమరియుబిబి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం: బొమ్మలరామరం మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి మంగళవారం రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.అనంతరం రజక సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు.రజక సంఘ నూతన అధ్యక్షులుగా జూపల్లి శ్రీకాంత్ ఉపాధ్యక్షుడిగా తునికి మహేష్, గౌరవ అధ్యక్షులు నిరుగొండ శ్రీనివాస్ ను ఎన్నికయ్యారు.ప్రధాన కార్యదర్శి జూపల్లి భరత్, కోశాధికారి జూపల్లి పాండు,నియమించారు.ఈ కార్యక్రమంలో రజక సంఘ నాయకులు పాల్గొన్నారు.



ఆలేరు టౌన్..

చౌటుప్పల్: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో మంగళవారం రజక మండల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వీరనారి చాకలి అయిలమ్మ 39వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణకేంద్రంలోని చాకలి అయిలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్, బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి ఢిల్లీ మాధవరెడ్డి, రజకసంఘం నాయకులు బాతరాజు యాదగిరి, చామకూర యాదయ్య, మలిగె నర్సింహా, జంగయ్య కృష్ణ, బాలకృష్ణ, వెంకటయ్య నర్సింహా, కానుగు శేఖర్, సతీశ్, ముత్యాలు, రాజు, శ్రీకాంత్, లింగస్వామి పాల్గొన్నారు.



చౌటుప్పల్..

అలాగే సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి. పాషా, బూర్గు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో చాకలి అయిలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా అయిలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మున్సిపల్, మండలకార్యదర్శులు బండారు నర్సింహా, గంగదేవి సైదులు, సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, నాయకులు గుంటోజు శ్రీనివాస్‌చారి, దండ అరుణ్‌కుమార్, గోశిక కరుణాకర్, పల్లె మధుకృష్ణ, తడక మోహన్, బత్తుల దాసు, ఉష్కాగుల శ్రీను, బొమ్మకంటి కృష్ణ, ఎమ్‌డి.పాషా, భావండ్లపల్లి స్వామి, కిష్టయ్య సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, బొడ్డు అంజిరెడ్డి, బాలరాజు, బోయ యాదయ్య, మధు, తొర్పునూరి మల్లేశం, తూర్పాటి గణేశ్ పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి: పట్టణ కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతిని నిర్వహించి పార్టీ మండల కార్యదర్శి వర్గసభ్యులు కోట రామచంద్రారెడ్డి ప్రసాదం విష్ణు మాట్లాడారు. ఐలమ్మ స్ఫూర్తితో దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించాలని వారు పిలుపునిచ్చారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు సభ్యులు గూడూరు కృష్ణారెడ్డి బుగ్గల లక్ష్మయ్య నాయకులు వడ్డేపల్లి యాదగిరి బిక్షపతి పాల్గొన్నారు.



పోచంపల్లి

ఆత్మకూరు(ఎం): ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆదర్శ రజక సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సహకార సంఘం అధ్యక్షులు ఎలిమినేటి మురళీకృష్ణ మాజీ సర్పంచ్ లు జన్నాయికోడే నగేష్, బీసు చందర్ గౌడ్ అఖిలపక్ష నాయకులు రచ్చ గోవర్ధన్, గజరాజు కాశీనాథ్ నల్ల చంద్ర స్వామి, నాయకులు ఎలిమినేటి బుచ్చయ్య ఎలిమినేటి నరసింహ వెల్మకన్నే సత్యనారాయణ, పైళ్ల ప్రశాంత్, అంబోజు శ్రీనివాస్, ఎలిమినేటి ఎలేందర్, వెంకటేష్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పత్తి పంటల పరిశీలన

నవతెలంగాణ-మోటకొండూర్

మండలంలోని చాడ గ్రామ పంచాయతీ పరిధిలో పత్తి సాగు జరిగే వ్యవసాయ భూములను వ్యవసాయ అధికారులు పరిశీలించడం జరిగింది. పరిశీలన అనంతరం పత్తి పంటల కు అవసరమైన సస్యరక్షణ చర్యలపై రైతులకు అధికారులు వివరించడం జరిగింది. పంటల మార్పిడి పద్ధతి, భూ సారవంతం కాపాడే అంశాల పైన తీసుకోవలసిన జాగ్రత్తలు తెలపడం జరిగింది. అధిక దిగుబడి పెంచే పద్ధతులు , తీసుకోవలసిన సేంద్రియ ఎరువులను సూచించడం జరిగింది. పంటల సాగు విషయం లో ఉన్న సమస్యలను స్థానిక రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఏడీఏ శాంతినిర్మల, ఎంఎఓ రమాదేవి, చాడ ఎఇఓ వెంకటేష్, మరియు మోటకొండూర్ మండల ఎఇఒ లు సురేష్, సంధ్య, శివాని పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక రైతులు పాల్గొన్నారు.

'పోషకాహారంతోనే ఆరోగ్యకర సమాజం'

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

గర్భిణులు, బాలింతలు, మహిళలు క్రమం తప్పకుండా పోషకాహారం తీసుకొని ఆరోగ్యమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని భువనగిరి సీడీపీఓ శైలజ కోరారు. మంగళవారం పోషణ మాసోత్సవంలో భాగంగా అర్బన్ -1 సెక్టార్ పరిధిలోని అర్బన్ కాలనీ అంగన్వాడీ కేంద్రం లో గర్భిణీ, బాలింతలకు పోషకాహారం అందించి ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు కుశంగల ఎల్లమ్మ, కడారి ఉమాదేవి, నజియా బేగం, అంగన్వాడీ సూపర్వైజర్లు పద్మ, నిర్మల, హెల్త్ సూపర్వైజర్ సునంద, అంగన్వాడీ టీచర్లు సునీత, నాగమణి ,రూప, పుష్ప, మహిళలు పాల్గొన్నారు.

యువత వ్యసనాలకు లోనుకావద్దు

- డ్రగ్స్ వినియోగించిన, రవాణా చేసిన శిక్షలు తప్పవు
- ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

నవ తెలంగాణ-సూర్యాపేట

దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉన్నదని కావున విద్యార్థులు, యువత వ్యసనాలకు లోను కాకుండా డ్రగ్స్ నిర్మూలన కోసం బాధ్యతగా ఉండాలని యస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు.జిల్లా పోలీసుల అధ్వర్యంలో మంగళవారం స్థానిక యస్వీ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో డ్రగ్స్ నిర్మూలన పై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా అన్ని కళాశాలలో యాంటీ డ్రగ్స్ టీమ్స్ ఏర్పాటు చేశామన్నారు. విద్యా సంస్థల్లో ఈ టీమ్స్ డ్రగ్స్ నిర్మూలనకు పని చేయాలని, అధికారులకు సమాచారం అందించాలన్నారు. డ్రగ్స్ వినియోగం వల్ల శరీరంలో శక్తి తగ్గుతుందని, మంచి భవిష్యత్తును కోల్పోతారని పేర్కొన్నారు. సమాజంలో చెడ్డపేరు వస్తుందన్నారు. గంజాయి, కొకైన్, హెరాయిన్ లాంటి మాదకద్రవ్యాల వల్ల అన్ని కోల్పోతారన్నారు. ఇది మన దేశ యువ శక్తిని నిర్వీర్యం చేస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. డ్రగ్స్ వినియోగం, రవాణా, సరఫరా చేయడం తీవ్రమైన నేరం అన్నారు. డ్రగ్స్ కు అలవాటు పడిన విద్యార్థులు, యువత గురించి సమాచారం ఇస్తే వీరికి కౌన్సెలింగ్ ఇచ్చి వీరిలో మార్పునకు కృషి చేస్తామన్నారు. మన సమాజంలో డ్రగ్స్ లేకుండా నిర్మూలించడం మన అందరి బాధ్యత అని తెలిపారు. డ్రగ్స్ తీసుకుంటే చదువులో, పరీక్షల్లో చురుకుగా ఉంటారని మభ్య పెట్టె మాటలను అస్సలు నమ్మవద్దని మత్తులోకి దింపి జీవితం నాశనం చేస్తారనేది ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. విద్యార్థులు వీటికి దూరంగా ఉంటారని నమ్మకం ఉన్నదని, డ్రగ్స్ వల్ల సమాజంలో జరిగే అనర్థాలు, నేరాలు, దాడులు లాంటివి నిర్మూలించడంలో విద్యార్థులు, యువత భాగస్వామ్యం కావాలని కోరారు. డ్రగ్స్ కు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ కు అలవాటు చేసి నేరాలు చేయడానికి ప్రోత్సహిస్తారని కావున అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. సైబర్ నేరాలు అనేవి ఇప్పుడు సమాజంలో మరో పెద్ద సమస్య అని పేర్కొన్నారు.సైబర్ నేరగాళ్లు ఉచితాలు ఆశలు చూపి ఆర్థికంగా నష్టపరుస్తారని ఓటిపి లు, పిన్ నంబర్స్ చెపితే బ్యాంక్ అకౌంట్ నుండి డబ్బులు పోతాయన్నారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ లో సంప్రదిస్తే వ్యక్తిగత వివరాలు చెప్పవద్దని ఎస్పి కోరారు.అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో పోలీసు కళాబృందం వారు డ్రగ్స్ నిర్మూలన, సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ రవి, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఉత్తమ ఉపాధ్యాయులు రమేష్,యసై లు, కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



వస్త్ర నిల్వలను కొనుగోలు చేసి చేనేత కార్మికులను ఆదుకోవాలి

- చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి గంజి మురళీధర్

నవతెలంగాణ - క్లాక్ టవర్



బకాయిల విడుదల పట్ల హర్షం చేనేత కార్మికుల దగ్గర, సహకార సంఘాల దగ్గర పేరుకుపోయిన వస్త్రాల నిల్వలను ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేసి చేనేత కార్మికులను ఆదుకోవాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ డిమాండ్ చేశారు. మంగళవారం దొడ్డి కొమరయ్య భవన్లో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ నీ ముఖ్యమంత్రి లలిత కళాతోరణం లో ఆవిష్కరణ సందర్భంగా చేనేత రంగంలో అనేక పోరాటాలు నిర్వహించిన సంఘాల నాయకులను ఆహ్వానించకుండా చేనేత పై అవగాహన లేని సంఘాల నాయకుల ను పిలవడం విచారకరమని అన్నారు. ముఖ్యమంత్రికి చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు సంక్షేమ పథకాల కొనసాగింపు త్రిఫ్ట్ పండు, చేనేత మిత్ర, నేతన్నా బీమా ల అంశాలపై అవగాహన కల్పించడంలో హాజరైన సంఘ నాయకులు విఫలమయ్యారని అన్నారు. చేనేత కార్మికులకు నేతన్నులకు 30 కోట్లు రుణమాఫీ 280 కోట్ల బకాయిల విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రుణమాఫీ సుమారు 70 కోట్లు ఉంటుందని 30 కోట్లు మాత్రమే ప్రకటించారని సహకార సంఘాల, వ్యక్తిగత రుణాలు పూర్తి రుణ మాఫీ చేయాలని కోరారు.పవర్లూమ్ కార్మికుల గురించి ముఖ్యమంత్రి ఎలాంటి ప్రకటన చేయకపోవడం సరికాదన్నారు. పవర్లూమ్ కార్మికులకు వర్కర్ టు ఓనర్ పథకాన్ని వర్క్ షెడ్డు తో కలిపి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 10 లక్షల ఆర్థిక సహకారం ఇతర సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని కోరారు .ఈ సమావేశంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కందగట్ల గణేష్, తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కోశాధికారి గంజి నాగరాజు, చేనేత కార్మిక సంఘం నాయకులు కర్నాటి శ్రీరంగం, గడ్డం దశరథ, రాపోలు వెంకన్న, ఆలుగొండ మధు తదితరులు పాల్గొన్నారు.

రెండు లక్షల పైన ఉన్న రుణమాఫీ కూడా మాఫీ చేస్తాం



- ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి

నవతెలంగాణ - నిడమానూరు

రెండు లక్షల పైన ఉన్న రుణమాఫీ ని కూడా మాఫీ చేస్తున్నామని ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయం లో కల్యాణ లక్ష్మి పథకం లబ్దిదారులకు రూ. 44లక్షల ఐదు వేల నూటా నాలుగు రూపాయల చెక్కులను వారికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆరెస్ ప్రభుత్వం పది ఏండ్లు అధికారం లో ఉన్న ఒక్క రైతుకు కూడా ఋణమాఫీ చేయకుండా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రుణమాఫీ చేస్తుంటే జీర్ణించు కోలేక ప్రభుత్వం పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తరువాత అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ నిరుపేదల ప్రభుత్వం గా ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసేందుకు మరిన్ని బస్సులను పెంచనున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ కృష్ణయ్య ఎంపీడీఓ వెంకటేశం డిసిసిబీ డైరెక్టర్ విరిగినేని అంజయ్య మాజీ జడ్పిటీసి నందికొండ రా రామేశ్వారి మట్టారెడ్డి పార్టీ మండల అధ్యక్షుడు అంకతి సత్యం డెలిగాట్ సభ్యులు ముంగి శివమారయ్య కొండా శ్రీనివాస్ రెడ్డి చేకూరి వంశీ మేరెడ్డి వెంకట రమణ కుంచం సతీష్ మంగినపల్లి వెంకటయ్య పగిల్లా శివ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయంలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తాం

- కలెక్టర్ నారాయణరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పాఠకులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి చెప్పారు. మంగళవారం ఆయన జిల్లా కేంద్ర లైబ్రరీని ఆకస్మికంగా తనిఖీ చేసి గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షలకు తయారవుతున్న అభ్యర్థులతో ముఖాముఖి మాట్లాడారు. లైబ్రరీలో సౌకర్యాలు ఎలా ఉన్నాయని? ఏమైనా సమస్యలు ఉన్నాయా ? అని అడిగి తెలుసుకున్నారు. కాగ్ తాగునీటి సమస్య ఉందని, అలాగే టాయిలెట్లను సరిగా శుభ్రం చేయటం లేదని, వర్షం వచ్చినప్పుడు వర్షపు నీరు లైబ్రరీ ఆవరణలోకి వస్తున్నదని మొరం వేయించాలని, అలాగే లైబ్రరీ సమయాన్ని రాత్రి 10 గంటల వరకు పొడిగించాలని, ర్యాక్ లు కావాలని అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు. స్పందించిన జిల్లా కలెక్టర్ రెండు రోజుల్లో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని, అలాగే టాయిలెట్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విధంగా పారిశుధ్య సిబ్బందిని తక్షణమే నియమించాలని లైబ్రరీ నాగయ్యను ఆదేశించారు. పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు చదువుకునేందుకు వీలుగా లైబ్రరీని మహిళా అభ్యర్థులకు రాత్రి 9 వరకు, పురుష అభ్యర్థులకు 10 గంటల వరకు పొడిగించాలని ఆదేశించారు. అంతేకాకుండా లైబ్రరీకి తక్షణమే 20 ర్యాక్ లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. వర్షపు నీరు రాకుండా మొరం వేసేందుకు అధికారులను ఆదేశించారు. కొంతమంది అభ్యర్థులు లైబ్రరీ సెక్రటరీ, సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, సిబ్బంది దురుసు ప్రవర్తనను మానుకోవాలని, మరోసారి ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైటింగ్ ప్యాడ్స్ కావాలన్న అభ్యర్థుల కోరిక మేరకు మహిళలకు 50, పురుషులకు 50 మొత్తం 100 రైటింగ్ ప్యాడ్స్ ను వెంటనే ఏర్పాటు చేయాలని సీసీ ని ఆదేశించారు.



ఇంత నిర్లక్ష్యమా...

- కల్వర్టు పనుల్లో జాప్యం
- బస్సులు నిలిపివేసిన ఆర్టీసీ
- ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు

నవతెలంగాణ- వేములపల్లి

సుమారు గత పది సంవత్సరాలుగా భీమవరం సూర్యాపేట రహదారి పనులు కొన సాగూ...తూనే ఉన్నాయి. ఎన్నోమార్లు అధికారులకు, పాలకులకు మొరపెట్టుకున్న నిర్లక్ష్యం వహిస్తూనే ఉన్నారు. అసలు ఆర్ అండ్ బి ఉన్నారా? లేరా ? అని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా కల్వర్టు నిర్మాణంలో భాగంగా మండలంలోని మొలకపట్నం గ్రామపంచాయతీ గోదాం సమీపంలో ఎల్18, 19 లిఫ్ట్ కాలువపై ఇటీవల కల్వర్టు నిర్మాణానికి పనులు మొదలుపెట్టారు. రహదారిని తొలగించి పది రోజులు అవుతున్న పనులు అత్త నడకన సాగుతున్నాయి. డైవర్షన్ రోడ్డు ఏర్పాటు చేసినప్పటికీ సరిగా లేకపోవడంతో వచ్చి పోయే వాహనాలు దిగుబడిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెండు రోజుల క్రితం డైవర్షన్ రోడ్డుపై లోడుతో ఉన్న లారీ దిగబడడంతో 11 గంటలు ప్రయాణికుల రాకపోకలు నిలిచిపోయాయి. ఇన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఏ అధికారులు రాకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారి అస్తవ్యస్తంగా ఉందని సూర్యాపేట డిపోకు చెందిన బస్సులు నిలిపివేశారు. గత పది రోజుల నుండి బస్సులు నిలిపేయడంతో సూర్యాపేట నుండి మిర్యాలగూడ కు మిర్యాలగూడ నుండి సూర్యాపేటకు వెళ్లే వ్యాపారస్తులు, ఉద్యోగులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూడు జిల్లాలకు కలిపే రహదారి కావడంతో వాహనాలతో ఎప్పుడూ రద్దీగా ఉండేది. అర్ధగంటకు ఒకసారి వచ్చిపోయే బస్సులు లేకపోవడం వల్ల రహదారి వెలవెల పోయింది. సాంకేతిక నైపుణ్యం, భారీ యంత్రాలు ఉన్నప్పటికీ కల్వర్టు నిర్మాణం పూర్తి చేయడంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహిస్తుండడం పట్ల ప్రజల అసహనం వ్యక్తం చేస్తున్నారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు.

రహదారి పట్ల ఆర్ అండ్ బి అధికారులనిర్లక్ష్యం

భీమవరం సూర్యాపేట రహదారిపై ఆర్ అండ్ బి అధికారుల పర్యవేక్షణ కరువైంది. ఇరువైపులా కంపచెట్లతో మూసుకొని, అసంపూర్తి కలవర్ట్ లతోగుంతల మయంగా ఉన్న రహదారిని పట్టించుకోవడం లేదు. ఇటీవల పత్రికల్లో ఎన్నో వార్త కథనాలు ప్రచురితమైనప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై వారి నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. ప్రజలు ప్రయాణికులు ప్రమాదాల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై లేదని ప్రజలు వాపోతున్నారు. వెంటనే జిల్లా ఉన్నతాధికారులు భీమవరం సూర్యపేట రహదారిపై సమీక్షించాలని కోరుతున్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

గోదాం వద్ద చేపడుతున్న కలవర్ట్ నిర్మాణం కోసం భారీ ఎత్తున గొయ్యి తీసి వదిలేశారు. ఎలాంటి ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రాణాల అరచేతులు పట్టుకొని వాహనదారులు ప్రయాణించాల్సి వస్తుంది. గతంలో ఇదే రహదారిపై కల్వర్టు నిర్మాణం కోసం తవ్విన గోతిలో ఎంతోమంది వాహన దారులు ప్రమాదాల బారిన పడ్డారు. వెంటనే ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని, డైవర్షన్ రోడ్డును పకడ్బందీగా ఏర్పాటు చేసి బస్సుల రాకపోకలు పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.

బస్సులు లేక ఇబ్బంది పడాల్సి వస్తుంది

ముత్యాల కృష్ణ, లక్ష్మీదేవి గూడెం

పది రోజుల నుండి బస్సులు రాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం పిల్లలు కాలేజీలకు పోవాలంటే బస్సులు రావడం లేదు. రోడ్డు బాగా లేకపోవడం వల్ల బస్సులు నిలిపేసారని చెబుతున్నారు.

అందుబాటులో లేని అధికారులు

రహదారి పరిస్థితిపై అధికారులను వివరణ కోరడానికి ప్రయత్నించగా ఫోన్లో స్పందించలేదు.

ఐలమ్మ ధైర్య సాహసాలు భావితరాలకు స్ఫూర్తి



- మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

నవతెలంగాణ- నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ సాయుధ పోరాట వీరమహిళ చాకలి ఐలమ్మ ధైర్య సాహసాలు భావితరాలకు స్ఫూర్తి అని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని సాగర్ రోడ్డులో గల విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం లో ఐలమ్మ చూపిన తెగువ, ధైర్యసాహసాలు స్ఫూర్తిదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కటికం సత్తయ్య గౌడ్, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు కొండూరి సత్యనారాయణ, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్,మాజీ కౌన్సిలర్ మిర్యాల యాదగిరి, చెన్నయ్యకోనేటి నర్సింహా,పగిల్ల సైదులు, భీమనపల్లి నగేష్ వెంకన్న బడుపుల శంకర్, ఎ. గణేష్, తగుళ్ల శ్రీను, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ

మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి

వీరనారి తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నల్లగొండ పట్టణంలోని సాగర్ రోడ్డులో గల విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాయకులు అమంచ అంజయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు చక్రహరి రామరాజు, గౌరవ అధ్యక్షులు చిక్కుళ్ళ రాములు, ప్రధాన కార్యదర్శి దామెర వేణు, ఉపాధ్యక్షులు సట్టు సత్తయ్య , మాజీ కౌన్సిలర్



సట్టు శంకర్, కోశాధికారి దూదిగామ సత్తయ్య, సటు బుచ్చి రాములు, కొండమీది వెంకన్న, చిలకరా సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నాలాల ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు

నవ తెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని ప్రభుత్వ నాలాలను కొందరు అక్రమంగా ఆక్రమణలకు పాల్పడ్డారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు. పలు ప్రాంతాల్లో నీటి ప్రవాహానికి అవరోధం కలిగే విధంగా ప్రైవేట్ వ్యక్తులు అక్రమ కట్టడాలు నిర్మించడం, వ్యాపార సెంటర్లు ఏర్పాటుచేయడం వల్ల ప్రజలు తీవ్ర అసౌకర్యం ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో వరద నీరు రోడ్లపైకి,నివాసలోకి చేరి ప్రమాదాలను కలిగిస్తోందని తెలిపారు.అదేవిధంగా పట్టణంలో డ్రైనేజ్ వ్యవస్థపై అక్రమ ఆక్రమణలు ఎక్కువవుతున్నాయని విమర్శించారు. కొందరు వ్యక్తులు నాళాలపై నిర్మాణాలు చేపట్టడం, అడ్డంగా రోడ్ల మీదకు వాణిజ్య కార్యకలాపాలను విస్తరించడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వర్షాకాలంలో డ్రైనేజ్ వ్యవస్థ సరిగ్గా పనిచేయక వరద నీరు రోడ్లపై చేరి ప్రమాదకర పరిస్థితులు తలెత్తుతున్నాయని తెలిపారు.ప్రభుత్వ ఆస్తులను అక్రమంగా ఆక్రమిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అధికార యంత్రాంగం ఇలాంటి వాటిని నిర్లక్ష్యం చేయకుండా ప్రజల సహకారంతో సత్వర స్పందన చూపాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని, నాళాల శుభ్రత, వాటి పునర్నిర్మాణంపై దృష్టిసారించాలని పేర్కొన్నారు. అదేవిధంగా, ఆ నాళాలను ఆక్రమిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, అక్రమ కట్టడాలను తొలగించాలని కోరారు. ప్రభుత్వ అధికారులు, మున్సిపల్ అధికారులు ఈ అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు కఠిన చర్యలు చేపట్టాలని, పునరావృతం కాకుండా ఎప్పటికప్పుడు సమన్వయంతో వ్యవహరించాలని ఆయన డిమాండ్ చేశారు.అధికారులు వెంటనే పరిశీలించి, ప్రజల రక్షణ కోసం నాలల ఆక్రమణ సమస్యకు పరిష్కారం చూపాలని పేర్కొన్నారు.

కురుమ సంఘం అధ్యక్షునిగా నోముల ఉపేందర్

నవతెలంగాణ-అడ్డ గూడూరు

కురుమ సంఘం మద్రిగడ్డ బీరు మల్లప్ప అధ్యక్షునిగా నోముల ఉపేందర్‌ను మంగళవారం అడ్డగూడూరు మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం కురుమ సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన నోముల ఉపేందర్ మాట్లాడుతూ.. కురుమ సంఘం కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, కురుమ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు.నా ఎన్నికకు సహకరించిన కురుమ సంఘ సభ్యులకు పెద్దలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు . కార్యదర్శిగా బండి కొమురయ్య , సహాయ కార్యదర్శిగా ఆసర్ల బలరాములు, కోశాధికారిగా కంచర్ల చిన్న నరసయ్య లను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో నాగులపల్లి మల్లయ్య, నాగులపల్లి రమేష్, నాగులపల్లి నరసయ్య,నాగులపల్లి బీరప్ప, ఏనుగ బీరుమల్లు, బండి ఐలయ్య,బండి శ్రీశైలం,బండి యాదగిరి, ఆసర్ల మల్లు స్వామి, జోగు మల్లయ్య, చిన్న మహంకాళి, ఆసర్ల శ్రీనివాస్, ఆసర్ల యాదగిరి, ఆసర్ల మత్యగిరి, బండి మల్లయ్య,బండి మధు, బండి మహేష్, కురుమ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'బీమాతో కార్యకర్తల కుటుంబాలకు భరోసా'



- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-రామన్నపేట

బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం పొందిన కార్యకర్తల కుటుంబాలకు అందించే బీమా సౌకర్యం వారి కుటుంబాలకు భరోసానిస్తుందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. రామన్నపేట మండలంలోని సిరిపురం గ్రామంలో ఇటీవల చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త బొడ్డుపల్లి సాయి మృతి చెందడంతో ఆయన తండ్రి బొడ్డుపల్లి నరసింహ కు 2లక్షల బీమా చెక్కును మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అందజేశారు. కార్యకర్తలు ప్రమాదవశాత్తు మృతి చెందితే వారి కుటుంబాలకు బాసటగా నిలవాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రమాద భీమా సౌకర్యం కల్పించారని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, సిరిపురం గ్రామ శాఖ అధ్యక్షులు బండ శ్రీనివాస్ రెడ్డి, కూనూరు ముత్తయ్య, పున్న వెంకటేశం తదితరులు ఉన్నారు.



నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నవ తెలంగాణ-పెద్ద అడిశర్లపల్లి

వర్షాలకు నష్టపోయిన పంటలను సంబదిత అధికారులు పరిశీలించి రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ ప్రభుత్వాన్ని కోరారు.మంగళవారం మండలం లోని నక్కలపెంట తండా గ్రామపంచాయతీ పరిధిలోని దుబ్బ తండాకు చెందిన రైతుల పంట పొలాలు పరిశీలించి మాట్లాడుతూ నాగార్జునసాగర్ ముంపు గురైన నిర్వాసితులు నాగార్జునసాగర్ బ్యాక్ వాటర్ ఒడ్డున వరి,పత్తి పంటలు వేసుకుని జీవన గడుపుతున్నారు ఆకాల వర్షం వలన దాదాపు 30 కుటుంబాలు 300 ఎకరాల పత్తి వరి పంటలు బ్యాక్ వాటర్ ద్వారా మునిగిపోవడం జరిగింది దీని వల్ల ఆ కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ అధికారులు అటువైపు చూసిన పాపాన పోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కేతావత్ వినోద్. సీతయ్య, స్వామి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



దివ్యాంగుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని జాతీయ మేధో దివ్యాంగుల సాధికారిక సంస్థ రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ జి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం ఆ సంస్థ ద్వారా నారాయణపురం, పుట్టపాక గ్రామాల్లో నిర్వహించిన దివ్యాంగుల గుర్తింపు శిబిరంలో ఆయన ప్రసంగించారు. దివ్యాంగులను గుర్తించడంతో పాట వారికి కావలసిన అవకాశాలు ప్రభుత్వం ద్వారా రూపొందించడం కోసం స్క్రీనింగ్ అండ్ ఐడెంటిఫికేషన్ క్యాంప్ నిర్వహించినట్టు తెలిపారు. ఈ క్యాంపులో జాతీయ మేధో దివ్యాంగ సాధికార సంస్థ నిపుణులు బృందాలుగా ఏర్పడి వికలాంగులను గుర్తించి వాళ్లకు కావాల్సినటువంటి ఎడ్యుకేషన్ మెటీరియల్స్, యూడిఐడి కార్డు, హెల్త్ ఇన్సూరెన్స్ గురించి, ఆ లింకో సంస్థ సమకూర్చిన కృత్రిమ పరికరాలు పొందడానికి అర్హతలు వివరించారు. అనేక సందర్భాల్లో యుడిఐడి కార్డు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ శిబిరంలో దరఖాస్తు చేసిన వారికి రెండు వారాలలో రిజిస్ట్రేషన్ చేయడం చేయడం జరుగుతుంది. వాళ్లు అక్టోబర్ నుండి భారత ప్రభుత్వం యొక్క నియమ నిబంధన సంసారం ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది అని వివరించారు.

పారిశుధ్య పనులను సక్రమంగా చేపట్టాలి

నవతెలంగాణ- చిట్యాల



చిట్యాల మండలం లోని గ్రామాలలో పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టాలని, వెలిమినేడు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో మందుల కొరతను లేకుండా చూడాలని కోరుతూ మంగళవారం నల్గొండ కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ టీ పూర్ణచంద్ర కు వెలిమినేడు సిపిఎం నాయకులు దేశ బోయిన నరసింహ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దేశ బోయిన నరసింహ మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో సర్పంచుల పాలన పూర్తి కావడంతో అధికారుల పాలన సక్రమంగా లేకపోవడంతో గ్రామాలలో మురగు కాల్వలు సక్రమంగా శుభ్రం చేయడంలేదన్నారు. దోమల నివారణకు ఫాగింగ్ చేయకపోవడం వల్లప్రజలు సీజనల్ వ్యాధుల వంటి అనారోగ్య సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారని పేర్కొన్నారు. వ్యాధులకు గురై వెలిమినేడు ప్రభుత్వాసుపత్రికి వెళితే అన్ని రకాల వ్యాధులకు మందులు అందుబాటులో ఉండడం లేదని గుర్తు చేశారు. అధికారులు స్పందించి గ్రామాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | సెప్టెంబర్ 11, 2024 | www.navatelangana.com



సొసైటీ చైర్మెన్, పాలకవర్గాన్ని నిర్బంధించిన రైతులు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రైతులకు రుణమాఫీ వచ్చిన డబ్బులను పీఏసీఎస్ బ్యాంకు అధికారులు చెల్లించకపోవడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. వారిని నిర్బంధించిన ఘటన మండల పరిధిలోని చందుపట్ల గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాలను పరిశీలిస్తే పిఎసిఎస్ చందుపట్ల బ్యాంకు పరిధిలో 949 మందికి మూడు విడుదలలో రూ.7 కోట్ల 3 లక్షల 27, 403 మాఫీ కాగా, ఈ విషయంపై రైతులు అడిగిన సమాధానం ఇవ్వడం లేదని ధర్నా చేశారు. పై విషయంపై సొసైటీ చైర్మన్, పాలకవర్గం రైతులకు అవగాహన కల్పించేందుకు మంగళవారం చందుపట్ల రైతు వేదికలో మీటింగ్ ఏర్పాటు చేసింది. ఈ మీటింగ్‌లో రుణమాఫీకి సంబంధించిన డబ్బులు ఇంతవరకు ఎందుకు రైతులకు ఇవ్వడం లేదని ఆగ్రహిస్తూ వారిని రైతు వేదికలో నిర్బంధించారు. దీనిపై తహసీల్దార్ అంజిరెడ్డి వచ్చి రైతుల సమస్యను అడిగి తెలుసుకున్నారు. రైతు వల్లందాసు ఆది నారాయణతో పాటు పలువురు మాట్లాడుతూ రైతులకు సంబంధించిన రుణమాఫీ డబ్బులు ఇవ్వడంలేదని, ఎస్బిఐ బ్యాంకు నుంచి లోపం జరిగిందని చైర్మన్ అంటున్నారని, ఎస్బిఐ వారు మాత్రం సరైన సమయంలో వీరు డాక్యుమెంటేషన్ ఇవ్వకపోవడం వలన మాపి రాలేదని అంటున్నారని ఈ విషయంలో రైతులకు సరైన వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. 15రోజుల్లో మాఫీ డబ్బు వచ్చేలా చూస్తానని తహశీల్దార్ హామీ ఇవ్వడంతో ఘర్షన సర్దుమనిగింది. ఈ విషయాన్ని అగ్రికల్చర్ ఆఫీసర్ ద్వారా కలెక్టరుకు వివరించడం తెలిపారు. సిఈఓ దంతూరి నరసింహ వచ్చి రైతులకు వివరణ ఇచ్చారు. అయితే రుణమాఫీకి సంబంధించిన డబ్బులు రాకపోతే తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని పలువురు రైతులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు చీర్క సురేష్ రెడ్డి, మంచి మల్లయ్య, గుండు హరినాద్ రెడ్డి, బలరాం, సిరికొండ నరసింహ, సుబ్బురు సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, కొమ్ము మల్లేశం, చీర్క సుదర్శన్ రెడ్డి, గడసందుల రవీందర్, వడ్డే బోయిన రాములు ,ఎనిమిదిగ్రామాల రైతులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాసం

నవతెలంగాణ-మిర్యాలగూడ

పోషణ మాసం కార్యక్రమం లో భాగంగా ఐసిడిఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో పట్టణంలోని గాంధీ నగర్ నగర్ సెక్టార్ పరిధిలోని,గాంధీ నగర్ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మమత మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం పిల్లలకు కథల పుస్తకాలను ఇచ్చి, కథల పుస్తకాలలోని చిత్రాలను చూపిస్తూ, పప్పెట్స్ ఆధారంగా పిల్లలతో కథ చర్చించారు. పిల్లలతో వాటిపై సంబాషించడం జరిగింది. బిగ్గరగా చదివించారు. అదేవిదంగా గర్భిణీ, బాలింతలకు రక్తహీనత గురించి అవగాహన కలిగించి, పౌష్టికాహార ప్రాముఖ్యత ను గురించి వివరిస్తూ, వివిధ రకాల ఆకుకూరలు, కూరగాయలు అంగన్వాడీ కేంద్రాలలో లభించే పౌష్టికాహార గురించి వివరించారు మరియు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ నజీమా బేగం, టీచర్ అరుణ, ధనలక్ష్మి, ఉమా రాణి రజియా బేగం,లక్ష్మి కాంతం, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధి కార్యక్రమాలు బేష్

- 16 ఆర్థిక సంఘం సభ్యులు అజయ్ నారాయణ ఝా

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

గ్రామ పంచాయతీలలో అభివృద్ధి కార్యక్రమాలు బాగా జరుగుతున్నాయని 16వ ఆర్థిక సంఘం సభ్యులు అజయ్ నారాయణ ఝా అన్నారు. మంగళవారం భువనగిరి మండలం అనంతారం గ్రామాన్ని 16వ ఆర్థిక సంఘం సభ్యులు అజయ్ నారాయణ ఝా, మనోజ్ పాండా, జాయింట్ సెక్రెటరీ కే.కే. మిశ్రా, జాయింట్ డైరెక్టర్ దావిందర్ చోడా, డిప్యూటీ డైరెక్టర్ అభిషేక్ నందన్, అసిస్టెంట్ డైరెక్టర్ భద్ భేష్ హజారిక సందర్శించారు. ముందుగా గ్రామంలో పల్లె దవాఖానాను సందర్శించి, గ్రామీణులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. గ్రామంలో నిర్వహిస్తున్న స్వచ్ఛదనం- పచ్చదనం, పారిశుధ్యం కార్యక్రమాలపై ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ వారు తిలకించారు. జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్లో నిర్మించిన అదనపు తరగతులను పరిశీలించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు స్వయం సహాయక సంఘాల మహిళా గ్రూపులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా సభ్యులు అజయ్ నారాయణ ఝా మాట్లాడుతూ ఇక్కడి గ్రామ పంచాయతీలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల అధ్యయనానికి ఇతర రాష్ట్రాల నుండి రావడం జరుగుతున్నదని, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ఇతర రాష్ట్రాలకు మోడల్ గా నిలిచిందని అన్నారు.

జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే మాట్లాడుతూ ఈ జిల్లా చారిత్రక, సాంస్కృతిక సంపద కలిగిన జిల్లా అని, పోచంపల్లి చేనేత రంగం ప్రపంచం లోనే ప్రసిద్ధి గాంచిందని, యాదగిరిగుట్ట, కొలనుపాక దేవాలయాలు ఆధ్యాత్మికతతో ప్రఖ్యాతి గాంచాయని అన్నారు. 15వ ఆర్థిక సంఘం ద్వారా స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలకు నేరుగా గ్రాంట్లు వస్తాయని, పారిశుద్యం, త్రాగునీటికి వినియోగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు, రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ ఆర్.వి కర్ణన్, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే గంగాధర్, జిల్లా పరిషత్ ముఖ్య నిర్వహణ అధికారి శోభారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ యశోద జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శామ్యూల్, జిల్లా విద్యాశాఖ అధికారి నరసింహ, అడిషనల్ డిఆర్డిఓ సురేష్, అనంతారం మాజీ సర్పంచ్ చిందం మల్లికార్జున్, ఉప సర్పంచ్ విట్టల్ వెంకటేష్ , అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ రురల్

మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని సాగర్ రోడ్డులో ఉన్న ఐలమ్మ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. బడుగు, బలహీనవర్గాల హక్కుల సాధన కోసం పోరాటం చేసిన గొప్ప యోధురాలు ఐలమ్మ అని కొనియాడారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాయుధ పోరాటం చేసి పేదలకు పంచిన గొప్ప వీరనారి చాకలి ఐలమ్మ అందరికి ఆదర్శనీయమన్నారు, తెలంగాణ వీరనారి ఐలమ్మ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, రజక సంఘం నాయకులు దోసపాటి రవి, యాదగిరి, దుర్గయ్య, సుధాకర్, ఎల్లయ్య, పొదిల బ్రహ్మం, నారాయణ, పిచ్చయ్య, రాములు, లక్ష్మీనారాయణ, రాజు, శేఖర్, సైదులు, జయరాజు, మురళీయాదవ్, కవితఉన్నారు.

రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులే



నవతెలంగాణ -కొండమల్లేపల్లి

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనందు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆ పార్టీరెండవ శాఖ మహాసభల సందర్భంగా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరణ చేస్తోందన్నారు. అనంతరం నూతనం కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శాఖ కార్యదర్శిగా మొగిల్ల శ్రీనివాస్, కమిటీ సభ్యులుగా జి. రమాదేవి ,జి శంకర్, ఎస్ తిరుపతమ్మ, జై. చెన్నయ్య సుజాత, రాము, రాంబాబు, లక్ష్మి, తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల కార్యదర్శి పుడుగుండ్ల రాములు, మండల కార్యదర్శి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ- నార్కట్‌పల్లి



పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని ఐసిడిఎస్ అక్కనపల్లి సెక్టార్ సూపర్‌వైజర్ అంజమ్మ పేర్కొన్నారు. మండల పరిధిలో ని అక్కినపల్లి సెక్టార్ లో గల అక్కినపల్లి సెక్టార్ నెమ్మని గ్రామంలో మంగళవారం పోషణమాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలింత, గర్భిణులు, చిన్నారులకు పోషకాహారంవల్లల కలిగే లాభాలను గురించి వివరించారు. ప్రతిరోజు పాలు, గుడ్డుపౌష్టికాహారం తీసుకున్నయితే ఆరోగ్యంగా ఉంటారనితద్వారా ఎటువంటి వ్యాధులు దరిచేరవని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంగకవాడీ టీచర్స్ రమాదేవి, దేవేంద్ర, పద్య హెల్త్ స్వాప్ స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన జిల్లా సంక్షేమ అధికారి

నవతెలంగాణ-బీబీనగర్

మండల కేంద్రంలో పాటు గూడూరులో గల అంగన్వాడీ కేంద్రాలను మంగళవారం ఉదయం జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి సందర్శించి పలు సూచనలు సలహాలు నిర్వాహకులకు ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలను ఉదయం 9 గంటలకు నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు తెరిచి ఉంచి గర్భిణీలకు బాలింతలకు పిల్లలకు సేవలు అందించాలని సూచారు. ప్రతినెల రెండుసార్లు ఒకటో తారీఖున అలాగే 16వ తారీఖున ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు టేకు ఓం రేషన్ గా 16 గుడ్లు ఇచ్చేటప్పుడు చెక్ చేసుకుని ఇవ్వాలని పంపిణీ చేసిన తర్వాత లబ్ధి నుండి ఇచ్చినా పౌష్టికాహారం మంచి క్వాలిటీ గా ఉన్నాయని వారి నుండి అక్నాలజీమెంట్ తీసుకోవాలని అన్నారు. సెప్టెంబర్ ఒకటో తేదీ నుండి 30వ తేదీ వరకు పోషణ మాసం కార్యక్రమంలో మంచి అలవాట్లు పై అవగాహన కల్పించాల్సిందిగా ఆదేశించారు. అంగన్వాడీ టీచర్లు ఆయాలు తమ విధులలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి సి డి పి ఓ శైలజ పాల్గొన్నారు.

'సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి'

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన పెంచుకొని నేరస్తుల పట్ల ప్రజలు నేటి తరం విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని షీ టీం చౌటుప్పల్ డివిజన్..రాచకొండ షీ టీం సభ్యుడు ఆలీ మొద్దీన్ సూచించారు భూధాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో శాంతినికేతన్ పాఠశాలలో మంగళవారం రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో షీ టీం సభ్యులు ఆలీ మొద్దీన్ విద్యార్థులకు సైబర్ నేరాల టీజింగ్ అంశాలపై అవగాహన కల్పించారు. సమస్యలు ఎదురైతే తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు షీ టీం పోలీసులకు ఎలాంటి జాప్యం చేయకుండా వెంటనే తెలియజేయాలని కోరారు సోషల్ మీడియా ద్వారా ఎదురయ్య సమస్యలు ఫలితాలు గురించి విద్యార్థులతో చర్చించారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తిరుమల్ రెడ్డి షీ టీం సిబ్బంది శివలింగం పాల్గొన్నారు.

మస్కులర్ డిస్ట్రోఫీతో బాధపడుతున్న వారికి పరీక్షలు

- జిల్లా వయోవృద్ధుల, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్


జిల్లాలో మస్కులర్ డిస్ట్రోఫీతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా వయవృద్ధుల మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి తెలిపారు. సోమవారం జిల్లా సంక్షేమ అధికారి మహిళా అభివృద్ధి శిశు వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ యాదాద్రి భువనగిరి జిల్లా అధికారుల ఆధ్వర్యంలో మస్క్యులర్ డిస్ట్రోఫీ తో (తీవ్రమైన వైకల్యంతో) బాధపడుతున్న బాధితులు తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ రెండు ప్రకారంగా అధిక మద్దతు (హై సపోర్ట్ నీడ్) కల్పించాలంటూ(కేర్ టేకర్ టేకర్ అలవెన్స్ న్యూట్రిషన్ ఫుడ్ మెడిసిన్స్) జిల్లాలో ఉన్న కండరాల క్షీణిత బాధితులు అర్జీ పెట్టుకోగా అందులో భాగంగా వచ్చిన దరఖాస్తులను నేడు జిల్లా హెల్త్ అండ్ మెడికల్ ఆఫీసర్స్ డిఎంహెచ్ఓ డాక్టర్ యశోద డాక్టర్ల బృందం తో కలిసి ఫిజికల్ వెరిఫికేషన్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ యశోద, సూపర్డెంట్ శశికళ, డిఇఓ మంజుల, వైద్య బృందం సంఘాల బాధితులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి చతుర్విధ ప్రక్రియలను సాధించేటట్లు కృషి చేయాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి

నవతెలంగాణ-హాలియా

ప్రతి విద్యార్థి చతుర్విధ ప్రక్రియలను సాధించేటట్లు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి అన్నారు. మంగళవారం అనుముల మండలంలోని కొత్తపల్లి మరియు చలమారెడ్డి గూడెం ప్రాథమిక పాఠశాల మరియు ఉన్నత పాఠశాలలను ఆయన పరిశీలించారు.అనంతరం ప్రతి తరగతికి వెళ్లి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం ఏజెన్సీ వారికి తగు సూచనలను అందజేశారు. పాఠశాల నిర్వహణ ఉపాధ్యాయుల పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి చదవడం రాయడం చతుర్విధ ప్రక్రియలు సాధించేటట్లు కృషి చేయాలని అన్నారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు దాస వెంకన్న ,ప్రకాష్, సరిత తదితరులు ఉన్నారు.



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డీఎంహెచ్ఓ తనిఖీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలంలోని ఆలగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులలో మాట్లాడి వాళ్ళకి అందుతున్న సదుపాయాల గురించి ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు. పీహెచ్ సి లో పన్నెండు మందికి ఫీవర్ పరీక్షలు నిర్వహించగా అందరికీ డెంగ్యూ మలేరియా నెగెటివ్ వచ్చిందని డాక్టర్ మోయిద్ డి ఎం హెచ్ ఓ కు తెలిపారు. . వైద్యాధికారి డాక్టర్ షేక్ మోయిద్ మరియు వైద్య సిబ్బదితో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశం లో చాలా వరకు వైరల్ ఫీవర్(కీళ్ల నెప్పులు) కేసులు ఉన్నాయని అన్ని ఫీవర్ కేసులు డెంగ్యూ కాదని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. ఈ నెలలో ప్రసవాలు అయ్యే గర్భిణీలకు ప్రభుత్వ ఆసుపత్రి లో సాధారణ కాన్పులు జరిగే విధంగా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ గీతావాణ సిహెచ్ఓ మోతిలాల్, హెచ్ ఈ ఓ ప్రభాకర్, సూపర్‌వైజర్లు, ఎమ్ ఎల్ హెచ్ పి లు, మేల్ హెల్త్ అసిస్టెంట్స్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



ప్రభుత్వ దవాఖానను తనిఖీ చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రిని మంగళవారం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.దవాఖానలోని పలు వార్డులను కలియ తిరుగతూ క్షుణ్ణంగా పరిశీలించారు. దవాఖానకు ప్రతి రోజూ వచ్చే ఇన్‌పేషంట్‌లు, ఔట్ పేషంట్ల సంఖ్యపై వైద్యుల నుంచి ఆరా తీశారు.వైద్యులు మరియు సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించి దవాఖానలో ని వార్డులను సందర్శించి చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్యులు, సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు.రక్త పరీక్షల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకుని ఇప్పటి వరకు ఉన్న రిపోర్టులు త్వరగా వచ్చే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కమలా నెహ్రూ ఆసుపత్రి సూపరిండెంట్ భాను ప్రసాద్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, నందికొండ మున్సిపాలిటీ చైర్పర్సన్ అన్నపూర్ణ, తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, పగడాల నాగరాజు, రంగారెడ్డి, షేక్ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలలో టీచర్లను నియమించాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ -మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న తెలుగు హిందీ సోషల్ టీచర్లను నియమించాలని ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో మంగళవారం సబ్ కలెక్టర్ నారాయణ అమిత్‌కు వినతిపత్రం అందజేశారు. ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో సర్కారు బడులు ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తున్నా ప్రభుత్వ పాఠశాలలో తెలుగు హిందీ సోషల్ టీచర్లను నియమించకపోవడం ప్రభుత్వ విద్యను రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయడానికి నిదర్శనం అన్నారు ఈ పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన పేద విద్యార్థులు 600 మంది చదువుకుంటున్నారన్నారు. తక్షణమే టీచర్లను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం డివిజన్ అధ్యక్షులు జగన్ నాయక్ ,దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న ,టౌన్ కార్యదర్శి నుమాన్ ,నాయకులు సమీర్ సూర్య అఖిల్ రఫీ వెంకటేశ్వర్లు బన్నీ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

13 న ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఎంపికలు

నవతెలంగాణ నార్కట్‌పల్లి

భారత ప్రభుత్వ క్రీడలు , యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ సాహస శిబిరం-2024 కు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల ఎంపికకు సంబంధించి ఈ నెల 13న ఉదయం 10గంటలకు ఎంజీయూ పరిధిలోని డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ల నుంచి ఎన్ఎస్ఎస్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు కోఆర్డినేటర్ డా పసుపుల మద్దిలేటి మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు . ఈ ఎంపికకు వచ్చే వాలంటీర్లు ఆయా కళాశాల నుంచి గుర్తింపు కార్డు, బోనఫైడ్ సర్టిఫికెట్ తీసుకొని రావాలని తెలిపారు. ఈ ఎంపికలో రన్నింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంగ్లీష్ హిందీ, నాయకత్వ లక్షణాలు, కల్చరల్ అంశాలలో ప్రతిభ ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఉత్తమ ప్రతిభ చూపిన 5 గురు బాలురు, 5 బాలికలు జాతీయ సాహస శిబిరంలో విశ్వవిద్యాలయానికి ప్రాతినిధ్యం వహిస్తారు. పలు రాష్ట్రాల నుండి కార్యకర్తలు హాజరు రానున్న దృష్ట్యా దేశ సమగ్రత, సామాజిక అంశాలు , అవగాహన చేసుకునే అవకాశం గా భావించాలని సూచించారు.

సీపీఐ(ఎం) గ్రామ శాఖ సమావేశం

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండలంలోని ఇసుక బాయిగూడెం గ్రామంలో మంగళవారం సీపీఐ(ఎం) శాఖ మహాసభలు నిర్వహించారు..ఈ శాఖ మహాసభ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె మీద కూర్చోవడానికి ప్రజలకు అనేక రకాల హామీలను ఇచ్చి ఇప్పుడు హామీలను నెరవేర్చ లేక చ తి కి ల ప డి ం ద న్నా ర ు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధన,సభ్యులు ముల్లాల కృష్ణారెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, తెనాలి గోపాల్ రెడ్డి,వనమ్మ,పద్మ తదితరులు పాల్గొన్నారు.



17న విశ్వకర్మ మహా యజ్ఞం

నవ తెలంగాణ - చండూరు

ఈనెల 17న అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ ఆధ్వర్యంలో విశ్వకర్మ మహా యజ్ఞం నిర్వహించనున్నట్లు ఎబివిఎం మండల అధ్యక్షులు, మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ మద్దోజు సుధీర్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా రాష్ట్రస్థాయి విశ్వబ్రాహ్మణ సంఘ బాధ్యులు హాజరవుతారని తెలిపారు.

ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలను పూజించాలి

నవ తెలంగాణ-సూర్యాపేట

ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని 48వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న అన్నారు. మంగళవారం స్థానిక కూరగాయల మార్కెట్లో కిసాన్ గంజ్ కమిషన్ వ్యాపారస్తుల సంఘం, బత్తిని నాగరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పిఓపి గణపతి గ్రహాలను ఏర్పాటు చేయడం వలన పర్యావరణానికి హాని కలిగి నీటి కాలుష్యం ఏర్పడుతుందని తెలిపారు. వినాయకుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరు ఆయుర్ ఆరోగ్యాలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ గంజ్ కమిషన్ వ్యాపారస్తుల సంఘం అధ్యక్షుడు గుగులోతు కాల్ రామ్, రెడ్యా నాయక్, గోగుల సతీష్, ఎం, వెంకటరెడ్డి, దొంత శైలేందర్, శ్రీనివాస్, లింగస్వామి, కట్లెల నరేష్, టి, సైదులు, గోగుల సైదులు, సతీష్, గుండ గాని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

గణనాథులను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ- తిరుమలగిరి

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్, ఆదర్శనగర్, క్రాస్ రోడ్డు పరిధిలోని పలు గణేష్ మండపాలను మంగళవారం తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి, నాయకులు కల్లట్లపల్లి శోభన్ బాబు,మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు దూపాటి రవీందర్, యాకూబ్ నాయక్, తెడ్డు భాస్కర్, బర్ల వెంకన్న, ఎండి షకీల్,యాకూబ్ పాష, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కందుకూరి బాబు, అనగందుల మల్లేష్ బత్తుల శ్రీధర్, మాజీ గ్రంథాలయ చైర్మన్ మోడెపు సురేందర్, వీరయ్య, త్రిశూల్, నాని తదితరులు పాల్గొన్నారు.

మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన పటేల్ రమేష్ రెడ్డి

నవ తెలంగాణ-సూర్యాపేట



టీపీసీసీ అధ్యక్షులుగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం హైదరాబాద్ హైదర్ గూడ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఆయన్ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి, గట్టు శ్రీను,ఎడ్ల వీరమల్లు యాదవ్,జానకీ రాములు తదితరులు ఉన్నారు.

వినాయకుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై వుండాలి

45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్

నవతెలంగాణ-సూర్యాపేట

గణేష్ ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, వినాయకుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై వుండాలని 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు.మంగళవారం స్థానిక 45 వ వార్డులో గండూరి జానకమ్మ వాటర్ ప్లాంట్ వద్ద గండూరి యువసేన గణేష్ ఉత్సవ కమిటీ పదవ వార్షికోత్సవం సందర్భంగా కౌన్సిలర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి క్రపాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలలో భాగంగా నాలుగు చోట్ల తాము విగ్రహాలు నెలకొల్పి అన్నదానం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా దాదాపుగా 3000 మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వార్డు ప్రముఖులు నూకల వెంకటరెడ్డి, పిశిక వీరయ్య, రాచకొండ శ్రీనివాస్, చెన్ను సుధాకర్ రెడ్డి, వాంకుడోతు వెంకన్న, కలకోట లక్ష్మయ్య, మీలా వంశీ, వెంపటి శభరినాథ్, ముప్పారపు విద్యాసాగర్, తల్లాడ శేషగిరిరావు, తల్లాడ రామచంద్రయ్య కొత్త శివ, తదితరులు పాల్గొన్నారు.

గణేశ్ కమిటీ సభ్యులు ఆన్‌లైన్ వివరాలను నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ- ఆత్మకూర్ఎస్

గణేష్ నవరాత్రుల సందర్భంగా గణేష్ కమిటీ సభ్యులందరూ ఆన్లైన్లో వివరాలు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఆత్మకూర్ ఎస్ ఎస్సై వై. సైదులు అన్నారు. రాత్రి సమయంలో తప్పనిసరిగా గణేష్ నీ మండపంలో ఇద్దరు నిద్రించాలని 10 గంటల తర్వాత ఎవరు లౌడ్ స్పీకర్లు పెట్టరాదని విగ్రహాలు వివిధ రసాయనాలతో తయారు చేయడం వలన మంచినీటి చెరువులలో నిమజ్జనం చేయవద్దని సూచించారు. ఆన్లైన్లో నమోదు చేసిన వివరాలను పోలీస్ సిబ్బంది వచ్చి జీఈవో ట్యాగింగ్ చేస్తారని అన్ని గ్రామాలలో నవరాత్రులు పూర్తికాగానే నిమజ్జనం చేయాలని అన్నారు. నిమజ్జన సమయంలో ఎటువంటి డీజేలకు అనుమతి లేదని మండలంలో ఉన్న డీజే ఆపరేటర్లను పోలీస్ స్టేషన్ కి పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి తహశీల్దార్ ముందు బైండోవర్ చేసినట్టు తెలిపారు.

మెరుగు అవిలయ్యకు శ్రద్ధాంజలి

నవతెలంగాణ- తిరుమలగిరి

మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మెరుగు కుమార్ తండ్రి మెరుగు అవిలయ్య అనారోగ్యంతో మృతి చెందారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం అవిలయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శాగంటి అనసూయ రాములు, మండల కాంగ్రెస్ బృందం జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్దన్,జుమ్మిలాల్ జితేందర్, పేరాల వీరేష్, కిస్టు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

'పేదలను ప్రభుత్వం ఆదుకోవాలి'

నవతెలంగాణ-మఠంపల్లి

ఇటీవల కురిసిన వర్షాలకు, విశ్వజరాల బారిన పడ్డ పేదలను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్ అన్నారు. మంగళవారం మట్టపల్లి గ్రామంలో పొడిచెట్టి రాము అధ్యక్షతన నిర్వహించిన సీపీఐ(ఎం) గ్రామ సభలో వారు మాట్లాడారు. అనంతరం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిగా జీ నరసింహారావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మాలోత్ బాలునాయక్, నాగమణి, లింగయ్య, వినోద్, సత్యనారాయణ, వీర బ్రహ్మాచారి, రాజు, ఉపేందర్, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

14న మరిపెల్లి వెంకయ్య సంతాప సభ

- జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపు

నవతెలంగాణ-పెన్ పహాడ్

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు మరిపెల్లి వెంకయ్య సంతాప సభ ఈ నెల 14న చీదెళ్ల గ్రామంలో నిర్వహిస్తున్నామని ఈ సంతాప సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో మంగళవారం నిర్వహించిన పార్టీ గ్రామశాఖ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చీదెళ్ల గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టిన మరిపెల్లి వెంకయ్య నీతిగా, నిజాయితీగా జీవించి పలువురికి ఆదర్శంగా నిలిచాడని అన్నారు. ఎన్ని ఇబ్బందులు వచ్చిన కడదాకా పార్టీ కోసం ప్రజల కోసం పనిచేసిన మహా నాయకుడు మరిపల్లి వెంకయ్య అన్నారు. సంతాప సభకు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, ధనియాకుల శ్రీకాంత్, వీరబోయిన రవి, మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, నాయకులు వల్లపు దాసు సాయికుమార్, జంపాల స్వరాజ్యం, వినోద్ నాయక్, మండల కమిటీ సభ్యులు మద్ది అంజిబాబు, గ్రామ కార్యదర్శి బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, మాజీ సర్పంచ్ గుర్రం గోపాల్ రెడ్డి, నాయకులు కొండమీది రాములు తదితరులు పాల్గొన్నారు.

వేప చెట్టు నుంచి కారుతున్న కల్లు

నవ తెలంగాణ -చివ్వెంల

ఈత చెట్టుకో.. తాటి చెట్టుకో కల్లు రావడం సహజం.. కానీ వేపచెట్టుకు కల్లు ధారలు ధారలుగా కారడం మీరెక్కడయినా చూశారా..? సూర్యాపేట జిల్లాలోని చివ్వెంల మండలంలోని బద్యాతండలో ఈ అద్భుతం జరిగింది. ఎక్కడా కనపడని వింత కాబట్టే... జనం కూడా దీన్ని చూసేందుకు తండోపతండాలుగా తరలి వస్తున్నారు. చెట్టుపై భాగాన ఉన్నట్టుండి రంధ్రం పడటంతో సుమారు 15 రోజులుగా కల్లు ధారలా కారుతోంది. ఇది తెలిసి ప్రజలంతా ఆసక్తిగా చూస్తున్నారు. ఇదిలా ఉండగా వేప కల్లు ఆరోగ్యానికి మంచిదని అనేక రోగాలు నయమవుతాయని, కళ్ల సమస్యలు పరిష్కారమవుతాయనుకుంటూ కొందరు ఆ కల్లును సీసాల్లో పట్టుకుపోతున్నారు.

పెట్రోలు బంకులో మోసం !

నవతెలంగాణ-చింతలపాలెం

పెట్రోలు బంకులో ఘరానా మోసం జరుగుతుందని వాహనదారులు ఆవేదన వ్యక్తంచేశారు. చింతలపాలెం మండల కేంద్రంలోని హెచ్పి పెట్రోల్ బంక్‌లో బాటిల్‌లో పెట్రోలు పోయించుకోగా దానిలో నీళ్లు కలిసినాయని అన్నారు. బైక్‌లో పెట్రోల్ కొట్టించిన వాహనదారుల ఇక్కట్లు పడుతున్నారు. దీనిపై పెట్రోల్ బంక్ యాజమాన్యాన్ని వాహనదారులు నిలదీయగా యాజమాన్యం వారు బంక్ బంద్ చేసి వెళ్లిపోయారని తెలిపారు.

గణేష్ నిమజ్జన ఘాట్‌ను పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-చింతలపాలెం

గణేష్ నిమజ్జన గాటును అధికారులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని బుగ్గమాధారం గ్రామంలోని కృష్ణా నది ఒడ్డున గణేష్ నిమజ్జన గాటును పరిశీలించారన్నారు. గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసిన గణేష్ భక్తులు నిమజ్జనం సంతోషంగా చేసుకోవాలని, ఎవరు కూడా నదిలోకి వెళ్లకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భూపాల్ రెడ్డి, ఎస్సై సైదిరెడ్డి, తదితరులు ఉన్నారు.

పంచాయితీ కార్యదర్శికి సన్మానం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం లప్పానాయక్ తండ మంగళవారం, పంచాయతి కార్యదర్శిగా 5సంవత్సరాలు సేవలంది, బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శి రాజేష్ కుమార్‌ను లప్పానాయక్ తండా మాజీ సర్పంచ్ బుజ్జిశంకర్ నాయక్ గ్రామ పంచాయితి కార్యలయము వద్ద గ్రామస్తులతో కలసి ఘనంగా సన్మానించారు. అంతకు ముందు నూతనంగా వచ్చిన కార్యదర్శి నీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మంక్య, మాజీ వార్డు సభ్యులు ధీరావత్ యాదమ్మ మోహన్, సురేష్, భారతి, లక్ష్మీ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రజాపోరాటాలతోనే సమస్యల పరిష్కారం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-కోదాడ రూరల్

ప్రజా సమస్యల పరిష్కారం కావాలంటే ప్రజా పోరాటాల ద్వారా పరిష్కారం అవుతాయని.. అందుకు ప్రజలకు అండగా ఎర్ర జెండా ఉంటుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ మహాసభ వెంపటి శ్రీను అధ్యక్షతన జరిగిన మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం అమీనాబాద్ గ్రామ పార్టీ శాఖ కార్యదర్శిగా సాది కోటేశ్వరరావును ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు, మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ, మండల కమిటీ సభ్యులు జుట్టుకొండ వీరయ్య, గోపతి బిక్షమయ్య, కే చిన్న వెంకటేశ్వర్లు, సాదే శ్రీనివాసరావు , అర్జున్, నరసమ్మ పాల్గొన్నారు.

హోటల్లో చోరీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని పబ్లిక్ క్లబ్ వద్ద మూసి ఉన్న ఓ హోటల్లో దొంగతనం జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. మూడు లక్షల విలువైన సామాగ్రిని దొంగలు దొంగిలించినట్లు హోటల్ యజమాని పోలీసులకు తెలియజేశారు. తాను అనారోగ్య కారణంతో హోటల్లో మూసివేసి తిరిగి ఆసుపత్రి నుండి వచ్చి హోటల్ తెరువగా దొంగతనం జరిగినట్లు గుర్తించానన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

రెడ్డి జనసంఘం నాయకులు మృతి

నవతెలంగాణ-మునగాల

మండల కేంద్రానికి చెందిన రెడ్డి జన సంఘం నాయకులు గాయం శ్రీ నివాస్ రెడ్డి(55) సోమవారం రాత్రి గుండె పోటుతో మృతి చెందారు. ఆయన మరణం పట్ల పలు పార్టీల నేతలు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చిన్న వయస్సులోనే అకాల మరణం చెంద టం బాధాకరమన్నారు. మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు వున్నారు. సంతాపం తెలిపిన వారిలో రెడ్డి జన సంఘం అధ్యక్షులు వుప్పుల జానకి రెడ్డి, సిపిఐ ఎం జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల జై పాల్ రెడ్డి, బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు కందిబండ సత్యనా రాయణ, బిఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వుడుం కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలకా నరేంద ర్ రెడ్డి,రెడ్డి సంఘం నాయకులు ఎర్రా అంజన్ రెడ్డి, పలువురు సంఘ సభ్యులు ఉన్నారు.

వినాయకుని పూజలో ఎమ్మెల్యే

నవతెలంగాణ-హుజూర్ నగర్

పట్టణంలోనే మూడో వార్డులో గణేష్ నగర్‌లో జరిగిన విఘ్నేశ్వర స్వామి పూజా కార్యక్రమాల్లో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మతసామరస్యానికి పండగలు ప్రతీకలని భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా ఉత్సవాలను నిర్వహించుకోవాలన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో 3000 మంది అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఒరుగంటి నాగేశ్వరరావు గాయత్రి భాస్కర్ అట్లూరి మంజుల రాజు నాయక్ శ్రవణ్ కుమార్ వేముల వరలక్ష్మి కోతిలింగారెడ్డి గంగరాజు వేముల వెంకటేశ్వర్లు జక్కుల వీరయ్య సావిత్రి పాల్గొన్నారు.

చీరలు, దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-కోదాడ టౌన్

ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పిలుపుమేరకు వరద బాధితులకు కోదాడ క్లాత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 500 చీరలు, 250 లేడీస్ డ్రస్సులు, 50 దుప్పట్లు, 50 లుంగీలు, 25 నైట్ డ్రెస్సులు పంపిణీ చేశారు. పంపిణీ భూసాని మల్లారెడ్డి ఆధ్వర్యంలో వారి సభ్యులు కృష్ణమూర్తి, గంజి పిచ్చయ్య, రామినేని భాస్కర్ వంగవీటి కిరణ్ జూకూరి అంజయ్య సుధా డ్రెస్ మెటీరియల్ వారు సంయుక్తంగా వరద బాధితుల సహాయ నిధి ఇంచార్జ్ మల్లేశ్వరికి కోదాడ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావుకి అందజేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కోఆర్డినేటర్ జిల్లేపల్లి గోపి రవి కోదాడ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ షమీ పాల్గొన్నారు.

డ్రాగన్ ఫ్రూట్స్‌తో అధిక లాభాలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పంట మార్పిడితో భూమి సారవంతంగా మారడంతో పాటు, పంట మార్పిడి వల్ల లాభాలు కలిసి వస్తాయని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. ఆలేరు మండలానికి చెందిన తుమ్మల వాసుదేవ రెడ్డి రైతు, డ్రాగన్ ఫ్రూట్స్ తోట నిర్మాణం చేపడుతున్నారు. తోట ఏపుగా పెరిగేందుకు చక్కటి ప్రణాళిక ఏర్పాటు చేసుకొని పంట దిగుబడి కోసం పనిచేస్తున్నారు. డ్రాగన్ ఫ్రూట్స్ తనకున్న ఎకరన్నారా భూమిలో సాగు చేస్తున్నాన ని చాలా బాగా ఉన్నదని, డ్రాగన్ ఫ్రూట్స్ చేస్తే చాలా లాభా ఆదాయాలు వస్తాయని అన్నాడు.

గురుకులాల్లో ప్రవేశాలకు 12 న స్పాట్ కౌన్సిలింగ్

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ, సూర్యాపేట జిల్లాలలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు మిగిలిన పరిమిత ఖాళీల సీట్లను భర్తీ చేయుట గాను గురువారం నాడు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ఇమాంపేట (దురాజ్పల్లి రోడ్డు) సూర్యాపేట నందు ఎస్సీ విద్యార్థులకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ఎస్సీ గురుకులాల జోనల్ అధికారి ఎస్. విద్యా రాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.యాదాద్రి భువనగిరి, జనగామ, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాల వారికి భువనగిరిలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, కళాశాల నందు కౌన్సిలింగ్ నిర్వహించబడుతున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు దరఖాస్తులు తీసుకోబడతాయని, దరఖాస్తుల పరిశీలన అనంతరం మధ్యాహ్నం 2:00 గంటల నుండి ఖాళీల వివరాల ఆధారంగా సీట్లను భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు సంబంధిత ధ్రువపత్రాలైన బోనఫైడ్, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు మొదలగు వాటితో సకాలంలో కౌన్సిలింగ్ కేంద్రాలకు హాజరు కావాల్సిందిగా సూచించారు. మరిన్ని వివరాలకు ఇమాంపేట కు సంబంధించి 9704550271, భువనగిరికి సంబంధించి 9949356343 ను సంప్రదించాలని పేర్కొన్నారు.

'అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి'

నవతెలంగాణ-ఆలేరుటౌన్

అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికులను, హమాలి మోటార్ రంగంలో పనిచేస్తున్న కార్మిక సమస్యలు పరిష్కరించాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్టియు) సమావేశం, మండల కేంద్రంలో మంగళవారం సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ఐఎఫ్టియు జిల్లా కమిటీ సమావేశం గడ్డం నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం శ్రీనివాస్ మాట్లాడారు. నాలుగు లేబర్ కోడులను మూడు నేర చట్టాలను సవరణల రద్దు చేయాలని సెప్టెంబర్ 30న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 30న జరిగే ధర్నాను కార్మికులు జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు, ప్రధాన కార్యదర్శి ధారాభాస్కర్, సహాయ కార్యదర్శి పంజాల మురళి, ఉపాధ్యక్షులు కల్లెపు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ -పెద్దవూర

పెద్దవూర మండలకేంద్రంలో మంగళవారం సాగర్ ఎంఎల్ఏ కుందూరు జయవీర్ రెడ్డి ఆదేశాల మేరకుమండల అధ్యక్షులు పబ్బు యాదగిరి, జిల్లా నాయకులు కర్నాటి పద్మారెడ్డి, యూత్ అధ్యక్షులు కిలారీ మురళీ కృష్ణ ఆధ్వర్యంలో బాధితుల కుటుంబాలకు ఇంటింటికీ వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈసందర్బంగా మండల అధ్యక్షులు పబ్బు యాదగిరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కర్నాటి మధుసూదన్ రెడ్డి, కోట లక్ష్మయ్య, పాకాల అంజయ్య, కోట అంజయ్యచిలుకల ఈదయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు పోషకాహారం,రక్తహీనత పై అవగాహన

నవతెలంగాణ-మర్రిగూడ

పోషణ మహోత్సవాలలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులకు పోషకాహారం మరియు రక్తహీనత పై అవగాహన కల్పించారు.విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి 25 మంది విద్యార్థులకు రక్తహీనత ఉన్నట్లు గుర్తించి ఐరన్ ట్యాబ్లెట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ దీపక్,ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద మాట్లాడుతూ ప్రతిరోజు పౌష్టికాహారమైన ఆకుకూరలు,మొలకెత్తిన గింజలు, చిరుధాన్యాలు కలిగిన ఆహారం తీసుకోవాలని విద్యార్థులకు తెలిపారు. అదే విధంగా వ్యక్తిగత పరిశుభ్రత,బాల్యవివాహాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శ్రీలత,మేనక,హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు,ఆశాలు,అంగన్వాడీ టీచర్లు, పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని మహిళ మృతి

నవతెలంగాణ- మిర్యాలగూడ రూరల్

గుర్తుతెలియని వాహనం ఢీకొని మహిళా మృతి చెందిన సంఘటన మండలంలోని కిష్టాపురం గ్రామ సమీపంలో గల అద్దంకి - నార్కెట్పల్లి రహదారిపై సోమవారం రాత్రి చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం కిష్టాపురం గ్రామానికి చెందిన పల్లా సైదమ్మ అనే మహిళ సోమవారం రాత్రి గ్రామంలో జరిగిన గణేష్ శోభాయాత్ర ఊరేగింపును చూసి అనంతరం అద్దంకి- నార్కట్పల్లి రహదారిపై నడుచుకుంటూ తన ఇంటికి వెళుతున్న క్రమంలో వెనుక వైపు నుండి గుర్తుతెలియని వాహన డ్రైవర్ జాగ్రత్తగా నడిపి సైదమ్మను బలంగా ఢీ కొట్టి పారిపోయారు. ఈ ఘటనలో సైదమ్మ తలకు, కాళ్లకు, చేతికి తీవ్ర గాయాలు కాగా గమనించిన స్థానికులు 108లో మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సైదమ్మ మృతి చెందింది. కాగా మృతురాలి పెద్ద కుమారుడు పల్లా విజయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు తెలిపారు.

డ్రగ్స్, సైబర్ క్రైమ్స్‌పై అవగాహన

వతెలంగాణ- క్లాక్ టవర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మత్తు వ్యతిరేక ఉద్యమం మిషన్ పరివర్తన లో భాగంగా నల్లగొండ రూరల్ అన్నారెడ్డి గూడెం గ్రామంలో మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాలలో డ్రగ్స్, సైబర్ క్రైమ్ పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డీఎస్పీ శివరాం రెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాలు యావత్ భారతదేశ యువతను నిర్వీర్యం చేస్తున్న దృష్ట్యా విద్యావంతులు పరిపూర్ణ అవగాహన కలిగి తోటి వారితో పాటు గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సామాజిక సమస్యను రూపుమాపడంలో విద్యార్థులు యువత భాగస్వామ్యం చొరవ కీలకం అన్నారు. నేడు యువత సైబర్ అడిక్షన్ తోపాటు సైబర్ క్రైమ్ కు బాధితులుగా మారుతున్న అనేక ఉదంతాలు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం సహాయ ఆచార్యులు డా లక్ష్మల మధు, రూరల్ ఎస్సై సైదా బాబు, కళాశాల ప్రిన్సిపాల్ మహేష్, బాడిగల శ్రవణ్, తదితర అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

'అక్టోబర్ 2న పనులు ప్రారంభిస్తాం'

నవ తెలంగాణ-సూర్యాపేట

శుక్రవారం నవ తెలంగాణ దిన పత్రిక లో పెద్ద మస్జిద్ నిధులు 50 లక్షలు ఎక్కడ అనే వార్త కు కాంట్రాక్టర్ స్పందించాడు. కాంట్రాక్టర్ కొందరు ముస్లిం సోదరులను తీసుకుని మంగళవారం స్థానిక పెద్ద మస్జిద్ కు చేరుకొని మాట్లాడారు. వచ్చే నెల అక్టోబర్ రెండవ తేదీన మజీద్ లో నిలిచి పోయిన నిర్మాణ పనులను ప్రారంభిస్తానని ఆయన తెలిపారు. మైనార్టీ నాయకులు ఫక్రు ఆధ్వర్యంలో పలువురు ముస్లిం సోదరులు పెద్ద మజీద్ ను పరిశీలించారు. పనులు చేపట్టుతానని కాంట్రాక్టర్ చెప్పడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.ఈ సమస్యను నవ తెలంగాణ వెలుగులోకి తీసుకుని రావడం వల్లనే కాంట్రాక్టర్ స్పందించాడాని పేర్కొంటూ మజీద్ లోని నమాజిలు పత్రిక కు కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రత్యేక పూజలు చేసిన దైద రవీందర్

నవతెలంగాణ- నకిరేకల్

నకిరేకల్ పట్టణం చీమల గడ్డలోని పద్మశాలి కాలనీలో ప్రతిష్టించిన వినాయకుని మండపం వద్ద కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వినాయక కమిటీ సభ్యులు ఉన్నారు.

నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ సమ్మక్క సారక్క పుష్కర ఘాట్ వద్ద వినాయక నిమజ్జనానికి నూతనంగా ఏర్పాటు చేసిన స్థలాన్ని మంగళవారం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి పరిశీలించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బీసన్న నిమజ్జనం ఏర్పాట్లకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బీసన్న, ఎస్సై సంపత్ గౌడ్, పెద్దవూర ఎస్సై వీరబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, నందికొండ మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ, కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ కాంగ్రెస్ నాయకులు రంగారెడ్డి, పగడాల నాగరాజు, షేక్ కాసిం, తదితరులు పాల్గొన్నారు.

వరికుప్పల వెంకట్రాములు పూజలు

నవతెలంగాణ -చింతపల్లి

వినాయక చతుర్థిని పురస్కరించుకుని మంగళవారం గడియ గౌరారం గ్రామం లో అమ్మవారి ఆలయం లో గణనాథున్ని వద్ద గుణమోని సైదులు వెంకటమ్మ ఆహ్వానం మేరకు వ్యాపార వేత్త వరికుప్పల వెంకట్రాములు ,ఉజ్జిని ఏడుకొండలు రావు ఉజ్జిని నరేందర్ రావు (పోస్ట్)గుణమోని జంగయ్య ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జానీ ప్రభాకర్ శ్రీనూ మ్ జంగయ్య పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ- చిట్యాల

చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి సైదులు ఇటీవల మరణించడంతో మంగళవారం ఆయన దశదినకర్మలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కంచర్ల వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ కార్యకర్తలు పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలోపార్టీ సీనియర్ నాయకులు పాలకూరి వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బోయపల్లి వెంకన్న గౌడ్,నందిపాటి మహేష్,చుక్క గణేష్ మాజీ ఉప సర్పంచ్ లు రుద్రారపు శ్రీను, ఆవుల రమేష్ పాల్గొన్నారు.

ఎస్సైకి ఘన సన్మానం

నవ తెలంగాణ-ఆలేరు టౌన్

సర్వాయి పాపన్న మోకు దెబ్బ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఆలేరు ఎస్సై గా రజనీకర్ బాధ్యతలు చేపట్టగా, జిల్లా మోకు దెబ్బ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మోకు దెబ్బ అధ్యక్షుడు దూడల రమేష్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్, మోకు దెబ్బ మండల అధ్యక్షుడు పోతుగంటి సంపత్ కుమార్ గౌడ్,నాయకులు నమిలే రాజయ్య గౌడ్, సాగర్ గౌడ్, సిద్ధార్థ గౌడ్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన శాంతినికేతన్ విద్యార్థి

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు దామరచర్ల శాంతినికేతన్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎంపికయ్యారు.దామరచర్ల లో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి అండర్ 14 ఖో ఖో పోటీలలో శాంతినికేతన్ పాఠశాల విద్యార్థి కాతోజు ఋషి అత్యుత్తమ ప్రతిభను కనబర్చారు.దిం తో ఆయన హైదరాబాద్ లో జరగనున్న రాష్ట్ర స్థాయి ఖోఖో ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థిని పాఠశాల ప్రిన్సిపాల్ లిమా మేరీ అభినందించారు. ఈ కార్యక్రమంలో పి ఈ టి నాగలక్ష్మి తోపాటు ఉపాధ్యాయులు సత్యనారాయణ ,శేఖర్ ,హనుమాన్, వెంకట్ ,భీష్మా ,దుర్గా పాల్గొన్నారు.

జిల్లా ఆర్యవైశ్య మహా సభ అధ్యక్షుని చంద్రశేఖర్

నవతెలంగాణ - చండూరు

నల్గొండ జిల్లా ఆర్యవైశ్య మహా సభ అధ్యక్షుని ఎన్నికలు లో చండూరు మున్సిపల్ పట్టణానికి చెందిన తేలుకుంట్ల చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు ఆర్యవైశ్య మహాసభ ఎన్నికల అధికారి ఇరుకుల్ల రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి, బలోపేతానికి తనవంతు కృషి చేస్తాని తెలిపారు. ఎన్నికకు సహకరించే వారికి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో దేవరకొండ మునిసిపల్ చైర్మెన్ అలంపల్లి నర్సింహా పానగంటి మల్లయ్య ఇరుకుల్ల రామకృష్ణ మాజీ జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు చండూరు నాంపల్లి మునుగోడు గట్టుప్పల్ మర్రిగూడ మండల వైశ్య సభ్యులు తే లుకుంట్ల జానయ్య సముద్రాల వెంకన్న మంచుకొండ సంజయ్ కర్నాటి శ్రీనివాస్, సోమ నర్సింహా,గట్టు రాజశేఖర్, తాడి శెట్టి సంతోష్,సాగర్,తడక మల్ల శ్రీధర్, మిర్యాల శ్రీను,బిక్కుమాళ్ళ విశ్వనాధం, ఆనంద్,నాగరాజు, సురేష్,భూపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-కొండమల్లపల్లి

కొండమల్లేపల్లి మండల పరిధిలోని చిన్న అడిశర్లపల్లి గ్రామానికి చెందిన భూతరాజు సురేష్ ఆటో నడుపుతూ ఉప్పు అమ్ముతూ జీవనం కొనసాగించేవాడు ఆగస్టు 26వ తేదీన పాల్వాయి గ్రామ సమీపాన రోడ్డుపై ట్రాక్టర్ ఢీకొని మృతిచెందగా మృతునికి భార్య ఇద్దరు చిన్నారులు ఉన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు కోసం గ్రామానికి చెందిన తోటి స్నేహితులు 37 మంది కలిసి మంగళవారం సురేష్ నివాసం వద్ద భార్య సునీతలకు, తల్లి జయములకు 48,500 రూపాయలను ఆర్థిక సాయం అందజేసి పెద్ద మనసు చాటుకున్నారు.

బహుమతులు అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ

వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో రాజ రైస్ మిల్ అపార్ట్మెంట్ బి బ్లాక్ టీచర్స్ అపార్ట్మెంట్లో ఆటల పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ వాసా సంపత్, వైస్ చైర్మన్ కిరణ్ కుమార్, కొండ మధు కోశాధికారి వై సాగర్ అపార్ట్మెంట్ అధ్యక్షులు బి శ్రీనివాస్ రెడ్డి భాస్కర్ రావు నాగేశ్వరరావు, నిరంజన్ రెడ్డి, వాసు, శ్రీనివాస్, ప్రసాద్, పార్థు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ- చిట్యాల

తాగుడుకు బానిసై తాగడానికి డబ్బులు ఇవ్వలేదని భార్యతో గొడవపడి, బావి దగ్గరికి వెళ్లి పత్తి చేల మందు తాగి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం మధ్యాహ్నం చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ..మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన తిరందాసు వెంకటయ్య (50) కొంతకాలంగా తాగుడుకు బానిసై ప్రతిరోజు మద్యం సేవించి ఇంటికి వచ్చేవాడు. మంగళవారం మధ్యాహ్న సమయంలో మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వమని భార్యతో గొడవ పెట్టుకున్నాడు. డబ్బులు ఇవ్వకపోవడంతో బావి దగ్గరికి వెళ్లి పత్తి చేనుకు కొట్టే పురుగుల మందు తాగాడు. దాంతో విపరీతంగా వాంతులు చేసుకుంటుండగా పక్కనే ఉన్న రైతులు అతని కుమారునికి సమాచారం అందించారు. వెంటనే అతన్ని అంబులెన్స్ లో కామినేని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు ఎస్సై ధర్మ తెలిపారు. మృతుని కుమారుడు రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు...

బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ -పెద్దవూర

బాల్యవివాహాలు చేసిన వారిపై, ప్రోత్సాహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అనుముల ఐసీడీఎస్ ప్రాజెక్టు ఏసీడీపీఓ సువర్ణ, సూపర్ వైజర్ వెంకాయమ్మ అన్నారు. మంగళవారంమండలంలోని పులిచర్ల జెడ్పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో పోషణ అభియాన్,బాల్య వివాహాలు చేస్తే కలిగే నష్టం పై పవిద్యార్థులకు అవగాహన కల్పించారుబాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు నర్సిరెడ్డి, అంగన్వాడీ టీచర్లురజిత, నాగమణి విజయ, నివేదిత, నీల పాల్గొన్నారు.